జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 138 | హైదరాబాద్, ఆగష్టు 01 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ప్రభుత్వంలో టిఎస్ఆర్టిసి... విలీనం..!

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయాలు..



హైదరాబాద్, జులై 31: టీఎస్ఆర్టీసీ.. మెట్రో విస్తరణ, ఎయిర్‌పోర్టు.. అభివృద్ధి ఇలా ఎన్నో కీలక విషయాలు.. ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వంలో టీఎస్ ఆర్టీసీ విలీనం చేస్తూ.. తెలంగాణ కేబినెట్ తీర్మానం చేసింది. వచ్చే అసెంబ్లీ సెషన్‌లో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ సర్కార్ నిర్ణయంతో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. తెలంగాణ మంత్రి మండలి సమావేశం అనంతరం మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వంలో టీఎస్ ఆర్టీసీని విలీనం చేయనున్నామని.. వచ్చే అసెంబ్లీ సెషన్‌లో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఆర్టీసీని కాపాడేందుకు, ప్రజారవాణాను పటిష్టపరిచేందుకు.. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వోద్యోగులుగా గుర్తిస్తాం.. కేబినెట్ సబ్ కమిటీని నియమిస్తున్నాం ఆగస్ట్ 3న ప్రారంభమయ్యే సమావేశాల్లో.. టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల బిల్లును ప్రవేశపెడుతున్నామంటూ పేర్కొన్నారు. భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్థమైందని.. వరద నష్టాన్ని సైతం కేబినెట్‌లో చర్చించామని కేటీఆర్ తెలిపారు. వరంగల్, ఖమ్మం, కొత్తగూడెం, ఆదిలాబాద్, నిర్మల్‌లో.. భారీ వర్షాలు కురిశాయి.. తక్షణ సాయంగా ప్రభుత్వం రూ.500 కోట్లు విడుదల చేసింది.. రోడ్లకు వెంటనే తాత్కాలిక మరమ్మతులు.. విద్యుత్ వీరులకు పంద్రాగస్టు నాడు సత్కారం.. 45మంది పిల్లలను కాపాడిన వారికి సత్కారం చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మంలో మున్నేరు వెంట రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని హామీనిచ్చారు. ఖరీఫ్ నేపథ్యంలో వెంటనే విత్తనాల సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. వరదల్లో మరణించిన 45మంది కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందిస్తామని తెలిపారు.

**ఎమ్మెల్సీలుగా..**

గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీకి ఇద్దరి పేర్లను కేబినెట్ సూచించిందని.. వారి పేర్లను గవర్నర్ కు పంపనున్నట్లు తెలిపారు. దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కేబినెట్ నిర్ణయించింది.. కేబినెట్ నిర్ణయించిన తర్వాత గవర్నర్ ఆమోదించాల్సిందే.. గవర్నర్ నిర్ణయం కోసం ఎదురుచూస్తామని కేటీఆర్ వివరించారు.

# వరద సాయానికి రూ.500 కోట్లు

## గవర్నర్ కోట ఎమ్మెల్సీలుగా కుర్ర సత్యనారాయణ,దాసోజు శ్రావణ్ లు



హైదరాబాద్ : తెలంగాణ కేబినెట్ హైదరాబాద్ మెట్రోపై మరో కీలక నిర్ణయం తీసుకుంది.. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో హైదరాబాద్ మెట్రో విస్తరణ సహా పలు కీలక అంశాలకు ఆమోదం వేశారు. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి కేటీఆర్.. కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎస్టీల నుంచి కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రావణ్‌లను గవర్నర్ కు ప్రతిపాదిస్తూ కేబినెట్ తీర్మానం చేసిందన్నారు.ప్రజా రవాణాను విస్తృతం చేయాలని భావిస్తున్నామని,. హైదరాబాద్ మెట్రో రైలును విస్తరిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.. 70 కిలో మీటర్లకు అదనంగా ఎయిర్ పోర్టు ఎక్స్‌ప్రెస్ వే వస్తుందన్న ఆయన.. జూబ్లీ బస్టాండ్ నుంచి తుంకుంటా డబుల్ డెక్కర్ మెట్రో, ప్యాట్నీ నుంచి కండ్లకోయ వరకు, ఇస్నాపూర్ మియాపూర్, ఉప్పల్ నుంచి బీబీ నగర్ వరకు శంషాబాద్ నుంచి కొత్తూరు వరకు విస్తరణ చేయాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం అన్నారు..ఇక, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) చుట్టూ మెట్రో వరకు విస్తరణ చేయాలని నిర్ణయించాం.. 60 వేల కోట్ల రూపాయలతో 101 కిలోమీటర్లకు అదనంగా మెట్రో కారిడార్ నిర్మాణం చేస్తాం అన్నారు.. రాబోయే మూడు, నాలుగేళ్ళలో మెట్రోరైలు నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. ఇక, దీనికి కేంద్ర ప్రభుత్వ సహాయం చేస్తుందని ఆశిస్తున్నాం.. వారు సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తుందని స్పష్టం చేశారు మంత్రి కేటీఆర్. ఇక, వరద నష్టంపై కేబినెట్‌లో చర్చ జరిగింది.. తక్షణ సాయంగా రూ.500 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్టు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. రోడ్లకు తక్షణం మరమ్మతులు చేస్తాం.. విద్యుత్ వీరులకు 15 ఆగస్టున సత్కారం చేస్తామని ప్రకటించారు.. గవర్నర్ తిప్పి పంపిన బిల్లులను అసెంబ్లీ సమావేశాల్లో తిరిగి తీర్మానం చేసి పంపుతామన్న ఆయన.. రెండోసారి తీర్మానం చేసి పంపిన బిల్లులను గవర్నర్ ఆమోదించక తప్పదన్నారు.. . వరంగల్ పట్టణంలో ఎయిర్ పోర్టుకు అదనపు భూమి 253 ఎకరాలు కేటాయిస్తూ కేంద్ర పౌర విమానయాన శాఖకు పంపాలని నిర్ణయం తీసుకున్నాంమ.. హైదరాబాద్ కు మరో ఎయిర్ పోర్టు అవసరం ఉందన్నారు మంత్రి కేటీఆర్

## బీసీ గురుకులంలో కండ్ల కలక కలకలం..

**ఇబ్బంది పడుతున్న 60 మంది విద్యార్థులు**

తిమ్మాపూర్ జూలై 31: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణా కాలినిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల (గన్నెరువరం) లో 60 విద్యార్థులకు కండ్ల కలక సోకింది కళాశాలలో 570 మంది విద్యార్థులు ఉంటారు వారిలో 60 మంది కండ్లకల్లాతో బాధపడుతున్నారు. వారం రోజుల నుంచి ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. .హెల్త్ సూపర్వైజర్ లేక పోనడం తో. 9క్లాస్ కు చెందిన అక్షయ్ అనే విద్యార్థితో డ్రాప్స్ ఇప్పించి చికిత్స చేస్తున్నారు .కండ్ల కలకతో ఒక విద్యార్థి నుంచి మరో విద్యార్థికి సోకుతుందని తెలిసి ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.. కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న గురుకుల పాఠశాల ఉపాధ్యాయులపై అధికారులు చర్యలు తీసుకొని విద్యార్థులకు కంటికి రక్షణ కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

## రాష్ట్రాన్ని లిక్కర్ తెలంగాణగా మార్చిన ఘనత కెసిఆర్ దే: కిషన్ రెడ్డి



మహబూబ్నగర్,జూలై 31 :రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మారుస్తానని ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ తొమ్మిదేళ్లు గడిచిన తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకొని రాష్ట్రాన్ని లిక్కర్ తెలంగాణగా తయారు చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పాలమూరు కేంద్రంగా ప్రజాపోరు పేరుతో బిజెపి శ్రేణులు జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి గడియారం చౌరస్తా వరకు మహా ర్యాలీ చేపట్టారు.రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా పాలమూరు గడ్డపై నుండి పోరు యాత్రకు శ్రీకారం చుట్టిన కిషన్ రెడ్డికి జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘనసాగతం పలికారు. **(మిగతా 3లో..)**

## 8000 వందే భారత్ కోచ్‌ల తయారీ లక్ష్యంగా రైల్వే శాఖ



హైదరాబాద్, : వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు సంబంధించి భారతీయ రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే కాలంలో మొత్తం 8000 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌లను తయారు చేయనున్నట్లు వెల్లడించింది. ఈ సెమీ హైస్పీడ్ రైళ్లను మరింతగా మెరుగుపరచేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపింది. వందే భారత్ రైలు సౌకర్యవంతమైన ప్రయాణానికి, త్వరగా గమ్యస్థానం చేరుకోవడానికి ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం వందే భారత్ రైళ్లు ప్రస్తుతం 16 కోచ్‌లతో నడుస్తున్నాయి. అయితే దీనిని అవసరాన్ని బట్టి 8 కోచ్‌లతో నడపవచ్చు. ప్రస్తుతం వందే భారత్ రైళ్లను దేశంలోని చాలా రాష్ట్రాలలో నడుపుతున్నారు.కొన్ని సంవత్సరాలలో దేశంలోని మిగిలిన మార్గాల్లో కూడా వందే భారత్ రైళ్లను నడపనున్నారు. 16 కోచ్‌ల వందే భారత్ రైలు సెట్ తయారు చేయడానికి దాదాపు రూ.130 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. చెన్నైలోని ఇంటగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ స్లీపర్ వేరియంట్‌లో 3200 భారత్ కోచ్‌లను తయారు చేయనుంది. ఇప్పటి వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కోసం సీటింగ్ కోచ్‌లను మాత్రమే సిద్ధం చేశారు. **(మిగతా 2లో..)**

# మళ్లీ రేఖ నాయక్ కే... ఖానాపూర్ టికెట్..?



**(దమ్ముంటే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ, అటు బీజేపీలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు సవాలు విసురుతున్నాయి. ఈక్రమంలో గులాబీ బాస్ మౌనంగా ఉండడం, స్థానిక ఎమ్మెల్యే రేఖా నాయక్ కు ఈసారి టికెట్ రాదని ప్రచారం జరగడంతో ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి పై ఆసక్తి నెలకొంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గం లో తమకే టికెట్ వస్తుందని పూర్ణచందర్ , రాథోడ్ జనార్ధన్, మాజీ ఐఏఎస్ అధికారి శర్మన్ నాయక్ లు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో స్టానిక ఎమ్మెల్యే ను ఓడించే అంత వ్యతిరేకత ప్రజల్లో లేదని తాజా సర్వే బయటికి పొక్కడంతో టికెట్ తేల్చే విషయంలో కెసిఆర్ మౌనం వ్యూహాత్మకమే అనేది స్థానికంగా చర్చ జరుగుతుంది. )**

**(వివరాలు 3లో..)**

# కుదిపేస్తున్న మణిపూర్ అంశం..

## ఉభయసభల్లో కొనసాగుతున్న వాయిదాల పర్వం



ఢిల్లీ: మణిపూర్ అంశం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తోంది. దీంతో ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. సోమవారం కూడా ఉభయ సభల్లో అదే పరిస్థితి నెలకొంది. మణిపూర్ అంశంపై పార్లమెంట్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాల నిరసనలతో లోక్ సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది.ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమవగానే స్పీకర్ ఓం బిర్లా ప్రసంగించారు. ఆయన ప్రసంగం పూర్తవగానే మణిపూర్ హింసాత్మక ఘటనపై ప్రధాని ప్రకటన చేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశాయి. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభ వెల్ లోకి దూసుకెళ్లారు. దీంతో తీవ్ర గందరగోళ పరిస్థితి తెలెత్తడంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తూ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. మరోవైపు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం 2 గంటలకు రాజ్యసభలో మణిపూర్ అంశంపై చర్చకు ప్రభుత్వం అంగీకరించింది. అయితే, విపక్షాలు సభలోని రూల్ 267 కింద మాత్రమే చర్చకు పట్టుబడటంతో ఛైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. 'మధ్యాహ్నం 2 గంటలకు రాజ్యసభలో మణిపూర్ అంశాన్ని చర్చించాలని మేం కోరుకుంటున్నాం. కానీ విపక్షాలు అంగీకరించడంలేదు' అని రాజ్యసభ సభాపక్ష నేత పీయూష్ గోయల్ తెలిపారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

## రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుంది: వైస్ ఎంపీపీ



శంకరపట్నం జూలై 31 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన కొయ్యడ సమ్మయ్య, తుమ్మల వెంకటేష్ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా హాస్పటల్ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను వైస్ ఎంపీపీ పులి కోట రమేష్ సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని, దేశంలో ఎక్కడ లేనిసంక్షేమ పథకాలు కెసిఆర్ మన తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రమేష్ అన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి కృషి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావు



మంచిర్యాల బ్యూరో, జూలై 31, ప్రజాపాలన : న్యాయస్థానంలో కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ జి. ఉదయకుమార్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయస్థానంలో కేసుల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలోని వివిధ కోర్టులలో ఉన్న క్రిమినల్ కేసులలో సత్వర విచారణ జరుగుతుందని, క్రింద కోర్టులో ఎన్.బి. డబ్ల్యు కేసులు, జైళ్ళలో ఉన్నటువంటి ఖైదీల గురించి న్యాయవిచారణ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. సివిల్ కేసులలో ప్రభుత్వ పరంగా ఉన్నటువంటి సివిల్ దావాలలో ల్యాండ్ ఆక్వేషన్ కేసులలో నష్టపరిహారం సత్వరంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్సైజ్ కేసులలో వచ్చే సాక్షులను పోలీసులు కేసుల పూర్వాపరాలు విశధీకరించి బాధితులకు న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలీసుల పనితీరు, కేసుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్షించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.పి. తిరుపతిరెడ్డి, ఎక్సైజ్ కమీషనర్, న్యాయవాదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో, జూలై 31, ప్రజాపాలన : ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. రాహుల్, మోతిలాల్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌ను సన్మానించిన కిష్టస్వామి



శంకరపట్నం జూలై 31 ప్రజాపాలన రిపోర్టర్:డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన శంకరపట్నం తహాశీల్ధార్ గూడూరు శ్రీనివాసరావును సోమవారం మండల రెవిన్యూ కార్యాలయంలో మాల మహానాడు మండల అద్యక్షుడు కత్తెరమల్ల కిష్టస్వామి శ్రీనివాసరావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం గ్రామ ఉపసర్పంచ్ గజ్జల్లి హనుమంతు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల ఆఫీస్ సబార్డినెట్ శ్రీమతి కె.లూర్ధుకు ఘనంగా వీడ్కోలు



మధిర రూరల్ జూలై 31 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మడుపల్లి నందు ఆఫీస్ సబార్డినేట్ గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న శ్రీమతి కె.లూర్ధు కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియూ బంధుమిత్రులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈరోజు పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఉద్యోగ విరమణ వీడ్కోలు, సన్మాన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కె పద్మావతి మాట్లాడుతూ సుదీర్ఘకాలం మొత్తం 40సం.ల ఉద్యోగ జీవితంలో 37 సంవత్సరములు స్వగ్రామంలోనే ఉద్యోగ విధులు నిర్వర్తించి విజయవంతంగా ఉద్యోగ జీవితాన్ని పూర్తి చేసిన సందర్భంగా భావి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అభిలషించారు. వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్, ఫణింద్ర కుమారి, లక్ష్మణరావు లు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ ప్రతి ఒక్కరికి సహజమైనదేనని 40 సంవత్సరాల తన ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా నిర్వర్తించిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి హాజరై ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, ఆదాము, జానీ మియా, కృష్ణవేణి, ప్రకాష్ రావు, లుక్య, అప్పారావు, సుజాత, బంధుమిత్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## రాజకీయ యుద్ధభేరి మోగిద్దాం.. వాటా కోసం పోరాడుదాం: పద్మశాలి సంఘం



హైదరాబాద్: తెలంగాణలో పద్మశాలీలకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అంటరానితనాన్ని రూపుమాపేందుకు పోరాడక తప్పదని సంఘం రాష్ట్ర సమన్వయకర్త రామ శ్రీనివాస్ అన్నారు. ఇవ్వాల హైదరాబాద్‌లోని పద్మశాలి సంఘం రాష్ట్ర ఆఫీసులో ఆగస్టు13 జరిగే 'చలో కోరుట్ల-రాజకీయ యుద్ధభేరి' పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో మా హక్కులు, మా వాట సాధించుకోవడానికే కోరుట్లలో లక్ష మంది పద్మశాలియులతో రాజకీయ యుద్ధభేరి నిర్వహించనున్నట్టు తెలిపారు. దామాషా ప్రకారం పద్మశాలిలకు అసెంబ్లీలో పది స్థానాలు, కౌన్సిల్ లో ఐదు స్థానాలు, పార్లమెంట్లో మూడు స్థానాలు కల్పించాలని రాజకీయ పార్టీలకు కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలోనూ, మలిదశ ఉద్యమంలోనూ పద్మశాలీలు ఎనలేని త్యాగాలు చేశారని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సమన్వయకర్త రామ శ్రీనివాస్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పద్మశాలి నాయకులు ఉద్యమించి ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణ సకలజనుల సమ్మెలో పద్మశాలీలంత మగ్గాలు, రాట్నాలను రోడ్లపై ప్రదర్శించి ఉద్యమించారని చెప్పారు. వేలాది మంది పద్మశాలియులతో గర్జనలు నిర్వహించామని, అయితే.. రాష్ట్రంలో రాజకీయంగా నష్టపోయింది మాత్రం పద్మశాలి కులమని అన్నారు. కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి పల్లె పల్లె నుండి ఎవరికి వారే సైనికుల వలె తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్త రమేష్, గంజి శ్రీనివాస్, బైరి శ్రీనివాసరాజు, వల్లకాటి రాజకుమార్, బింగి నవీన్, గందెమల్ల రాజు, సీత వైద్య కిషోర్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## 8000 వందే భారత్ కోచ్‌ల తయారీ లక్ష్యంగా రైల్వే శాఖ

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికాబద్ధమైన విస్తరణతో 1600 కోచ్‌లను ఐసీఎఫ్‌లో ఉత్పత్తి చేశారు. మిగిలినవి ఎంసిఎఫ్-రాయ్ బరేలీ, ఆర్‌సిఎఫ్ కపుర్తలా ద్వారా ఉత్పత్తి చేయనున్నారు. వందేభారత్ కోచ్‌ల సంఖ్య కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో 25 నుంచి 75కు చేరుతుందని భారతీయ రైల్వే శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కాగా, రాబోయే కాలంలో మొత్తం 8000 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌లను తయారు చేయనున్న ప్రణాళికలో భాగంగాఈ ఏడాది దాదాపు 700 కోచ్‌లను ఉత్పత్తి చేయనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వెయ్యి అదనపు కోచ్‌లను తయారు చేయనున్నారు. వందేభారత్ స్లీపర్ వేరియంట్‌లో మొదటి రైలు వచ్చే ఏడాది ప్రారంభంలో తయారు చేయనున్నట్లు రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. ఈ రైలును సుదూర రైళ్లలా నడపనున్నామనీ, రాజధాని ఎక్స్‌ప్రెస్ మాదిరిగా 500 కి.మీ.ల దూరం నడుస్తుందని వెల్లడించారు.

# సంగారెడ్డిలో జగ్గారెడ్డి టెన్షన్

మెదక్, జూలై 31, :సంగారెడ్డి రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది ఇక్కడినుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి గులాబీ కండువా కప్పుకుంటారని కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేది జగ్గారెడ్డినే అన్న ప్రచారం పెరగటంతో అయోమయంలో ఉన్నారట సంగారెడ్డి అధికారపార్టీ నేతలు. ఆ ప్రచారంలో నిజమెంత ఉందోగానీ.. జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లోకి వస్తే తమ పరిస్థితేంటని ముందే టెన్షన్‌పడిపోతున్నారట కొందరు నేతలు. ఆయన్ని పార్టీలోకి రానివ్వకుండా ముందస్తుగానే కార్యాచరణ రూపొందించే పనిలో పడ్డారట కొందరు సంగారెడ్డి బీఆర్ఎస్ నేతలు. బీఆర్ఎస్‌లోకి జగ్గారెడ్డి రీ ఎంట్రీపై జరుగుతున్న ప్రచారంతో సంగారెడ్డిలోని ఓ ఫంక్షన్‌హాల్లో సీక్రెట్ మీటింగ్ పెట్టుకున్నారట కొందరు సీనియర్ లీడర్లు. సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని చాలా మంది నేతలు ఈ మీటింగ్‌కి వచ్చారని సమాచారం. వారిలో చాలామంది జగ్గారెడ్డి రాకని తీవ్రంగా వ్యతిరేకించారట. నియోజకవర్గ పరిధిలోని పార్టీ నేతల్లో ఎవరో ఒకరికి టికెట్ ఇవ్వాలే కానీ, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని ప్రోత్సహించడం మంచిదికాదన్న అభిప్రాయానికి వచ్చారట నేతలు. అధినాయకత్వానికి ముందే తమ మనసులోని మాట చెప్పాలనుకుంటున్నారట. రాష్ట్ర హ్యాండ్‌లూమ్ చైర్మన్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కే మొన్నటిదాకా సంగారెడ్డి బీఆర్ఎస్ టికెట్ వస్తుందని అంతా అనుకున్నారు. గతంలో ఓసారి జగ్గారెడ్డిపై గెలిచిన ప్రభాకర్.. 2018లో కొద్ది తేడాతో ఆయనపై ఓడిపోయారు. అప్పట్నించీ నియోజకవర్గంలో పార్టీకి పెద్దదిక్కుగా ఉంటున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఓడిపోయినా ఎమ్మెల్యేకున్నంత ప్రాధాన్యం దక్కుతోందాయనకు. మరిప్పుడు బీఆర్ఎస్‌లోకి ఒకవేళ జగ్గారెడ్డి వస్తే చింతా ప్రభాకర్ పరిస్థితేంటన్న చర్చ పార్టీలో నడుస్తోంది. పార్టీలోకి కొత్తనేతలు వచ్చినా సరే.. టికెట్ మాత్రం ప్రభాకర్‌కే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారట బీఆర్ఎస్ నేతలు. ఒకవేళ ఆయనకి ఇవ్వడం ఇష్టంలేకుంటే ఉన్న సీనియర్లలో ఒకరికి అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నారు. సంగారెడ్డి నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. 2014లోనూ జగ్గారెడ్డి కాంగ్రెస్‌నుంచే గెలిచారు. అయితే ఆ ఎన్నికల తర్వాత నియోజకవర్గ పరిధిలోని సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు చాలామంది బీఆర్ఎస్‌లో చేరారు. ఇందులో చాలా మంది తమ గ్రామాల్లో అభివృద్ధి జరగడం లేదని, జగ్గారెడ్డి అందుబాటులో ఉండరని.. ఇలా రకరకాల కారణాలతో అధికారపార్టీ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు వారు కూడా జగ్గారెడ్డి మళ్లీ బీఆర్ఎస్‌లో చేరితే ఆయనతో మళ్లీ కలిసి ఎలా పనిచేయాలని ప్రశ్నిస్తున్నారట. మరో వైపు బీఆర్ఎస్‌లో చర్చనీయాంశమైన ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూడా సైలెంట్‌గా.. నియోజకవర్గనికి దూరంగా ఉంటున్నారు. దీంతో ఆయనేదో పెద్ద ప్లాన్‌తోనే ఉన్నారన్నది సంగారెడ్డి నేతల అనుమానం. జూపల్లి, పొంగులేటి లాంటి నేతలు కాంగ్రెస్‌లో చేరుతుండటంతో కాంగ్రెస్‌నుంచి జగ్గారెడ్డిలాంటి లీడర్‌ని చేర్చుకోవాలన్న ఆలోచనతో అధినాయకత్వం ఉందన్న వార్తలతో ముందే అలర్టయిందట సంగారెడ్డి బీఆర్ఎస్ టీం.

## జలమే జీవకోటికి ఆధారం

**జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి**



మంచిర్యాల బ్యూరో, (నిర్మల్), జూలై 31, ప్రజాపాలన: భావితరాలకు నీటి సమస్య ఏర్పడకుండా జలధార ను పొదుపుగా వాడుకోవాలని జిల్లా పరి పాలన అధికారి వరుణ్ రెడ్డి అన్నారు. లిమ్కా బుక్ రికార్డ్ కొరకు జిల్లా లోని అన్ని మండలాల్లో జిల్లా గ్రామీనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రేన్ వాటర్ రూఫ్ టాప్ హర్వెస్టింగ్, ఇంకుడు గుంతల నిర్మాణం పనులను ప్రారంభించి, పూర్తిచేసే మహత్తర కార్యక్రమాన్ని సోమవారం దిలావర్పూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదనపు కలెక్టర్ తో కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా ప్రతీ నీటిబొట్టు ఒడిసి పట్టాలని జలమే జీవకోటికి ఆధారం, నీరు లేని చోట మనుగడ కష్టం, నీటిని సంరక్షిస్తేనే ముందుతరాలకు భరోసా అని జిల్లా పాలనాధికారి అన్నారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని, వర్షం నీటిని ఒడిసిపట్టి అవసరం ఉన్నప్పుడు వినియోగించుకునేందుకు ఈ ఇంకుడు గుంతలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఒ విజయలక్ష్మి ఎం ఆర్ ఒ ఖలీమ్ ఎంపీడీఓ మోహన్ సంబంధిత అధికారులు సర్పంచ్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ తాత్కాలిక ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్



హైదరాబాద్ 31 జులై ప్రజాపాలన: ఉపాధి హామీలో పనిచేసే వారికి పే స్కేలు ఇవ్వాలని పలువురు ఎంఎల్ఏలను మరియు మంత్రులను జెఏసి ఆధ్వర్యంలో కలిసినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఉపాధి హామీ జెఏసి సభ్యులు సోమవారం నాడు హైదరాబాద్ లో ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు ఇతర శాఖల మంత్రులను కలిసి ఉపాధి హామీ పథకంలో తాత్కాలిక నియామకాల్లో పనిచేస్తున్న వారికి పే స్కేలు అమలు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. స్కేల్ గురించి జరుగబోవు క్యాబినెట్ సమావేశంలో చర్చించ వలసినదిగా కోరడం జరిగిందన్నారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఆగస్టు 2వ తేదీన జెఏసి ఆధ్వర్యంలో కలిసి తమ సమస్యల్ని పరిష్కరించమని కోరాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని జెఏసి ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. రాకేష్ శర్మ లక్ష్మారెడ్డి వేణు స్టీఫెన్ ప్రమోద్ ప్రశాంత్ కుమార్, ఉదయ్, విష్ణువర్ధన్ రెడ్డి సగ్గల శ్రీనివాస్ జాక్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి



మంచిర్యాల టౌన్, జూలై 31, ప్రజాపాలన: రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు బానేష్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం 5 ఇంక్లైన్ గ్రామంలో రైతుల తో కలసి కొట్టుకుపోయిన పంటలను పర్యటించారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పూర్తి స్థాయిలో అంచనాలు వ్యవసాయ అధికారులు వేసి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎడ్ల గోపాల్ తాండూర్ మండల రైతు సంఘం సహాయ కార్యదర్శిజైనేని లక్ష్మి మాడవి తిరుపతిరావు పాత్య హంస మావిడ రామ్ చందర్ రావు అజ్మీర వనిత పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ధర్నాలో పాల్గొన్న శంకరపట్నం మండల కార్మికులు

శంకరపట్నం జూలై 31 ప్రజాపాలన రిపోర్టర్:గ్రామపంచాయతీ కార్మికుల



రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల కార్మికులు భారీగా తరలి వెళ్లి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికైనా నెరవేర్చాలని కోరారు.

## రాష్ట్రాన్ని లిక్కర్ తెలంగాణాగా మార్చిన ఘనత కెసిఆర్ దే: కిషన్ రెడ్డి



(మొదటిపేజీ తరువాయి)

ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి ర్యాలీ మొదలై బస్టాండ్ మీదుగా గడియారం చౌరస్తా వరకు కొనసాగింది. అంతకుముందు కిషన్ రెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం గడియారం చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో కిషన్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో రజాకారులను తలపించే విధంగా సీఎం కేసీఆర్ నియంత అరాచక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సెంటిమెంట్ తో 2014లో మొదటిసారి గద్దెనెక్కిన కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా దళితున్ని చేస్తానని చెప్పి దళితులకు వెన్నుపోటు పోడిచారని విమర్శించారు. 2018లో మరోసారి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన కేసీఆర్ తొమ్మిదేళ్లు గడుస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా తన గారడి మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నాలుగు కోట్ల ఇండ్లు మంజూరు చేసిందని, తెలంగాణలో సీఎం కేసీఆర్ డబల్ బెడ్ రూమ్ ల పేరుతో నిరుపేదలను మభ్యపెట్టి ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాధనాన్ని కొల్లగొట్టి నిజాం నవాబు కట్టుకున్నట్టుగా పదేకరాలలో తాను ఇల్లు కట్టుకున్నాడని విమర్శించారు.అంతేకాక కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కొరకు మరో 10 ఎకరాలు, బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కార్యాలయానికి కూడా మరో పదేకరాలు కేటాయించాడు కానీ 9 ఏళ్ల గడిచిన ఏ ఒక్క లబ్ధిదారునికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించలేదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఇచ్చిన రేషన్ కార్డులు తప్ప తెలంగాణ ఏర్పడ్డాక ఏ ఒక్క నిరుపేదకు రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలన్న సోయి కెసిఆర్ కు లేదని అన్నారు. గడచిన తొమ్మిదేళ్లలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ తాను మాత్రం దోచుకుని దాచుకున్నాడని ఘాటుగా విమర్శించారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో సాధించుకున్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దండుకొని ప్రాజెక్టులు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. నియామకాల విషయానికొస్తే తొమ్మిదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ వేయలేదని పేపర్ లీకేజీ తో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుకున్నారని ఎన్నికల హామీగా చెప్పిన నిరుద్యోగ భృతి కలగానే మిగిలిందని పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలో జరిగిన అభివృద్ధి,జాతీయ రహదారులు కేంద్రం నిధులతోనే జరిగాయని స్థానిక బిఆర్ఎస్ నాయకులు తామేదో చేశామని ప్రజలకు గొప్పలు చెప్పుకోవడం కరెక్ట్ కాదని తెలిపారు.రైతులకు రుణమాఫీ చేస్తానని, రైతాంగానికి ఉచిత ఎరువులు ఇవ్వడం కొరకే తాను పుట్టానని గొప్పలు చెప్పిన కేసీఆర్ రైతులను కూడా మోసం చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాలని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్,బిఆర్ఎస్,ఎంఐఎం మూడు పార్టీల డిఎన్ఏ ఒకటేనని ఈ ముగ్గురిలో ఎవరికి ఓటు వేసిన ఒకరికి వేసినట్లుగానే అని కిషన్ రెడ్డి అన్నారు.ప్రజలకు విశ్వాసం నమ్మకం కల్పించేందుకే బిజెపి పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.

**కెసిఆర్ నియంత పాలనను అంతమొందించాలంటే బిజెపి అధికారంలోకి రావాలి..: జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**

తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తానే కెసిఆర్ నియంత పాలన అంతమవుతుందని జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని చేపట్టిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలందరికీ ఇవ్వాలని ఉద్దేశంతో బిజెపి పోరుబాట పట్టిందని తెలిపారు. తొమ్మిదేళ్లు గడిచిన ఏ ఒక్క లబ్ధిదారునికి రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయకపోగా ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఇండ్లు కట్టుకునేందుకు మూడు లక్షలు ఇస్తామని, దళిత బంధు,బీసీ బందు పేరుతో కేసీఆర్ మరోసారి ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడపకు తిరిగి కెసిఆర్ మోసాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆమె కోరారు.పాలమూరు జిల్లాలో స్థానిక మంత్రి అరాచక పాలన చేస్తూ తన అహంకారంతో పోలీసులు అడ్డం పెట్టుకొని ప్రశ్నించిన అమాయకమైన ప్రజలపై కేసులు పెట్టి బెదిరించి వారి భూములు ప్లాట్లు లాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి పేరుతో నాసిరకంగా పనులు చేస్తూ లక్షల కోట్లు దండుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆమె విమర్శించారు. పాలమూరు జిల్లా కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి మొత్తం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతుందని ఆమె తెలిపారు. పాలమూరు నడిబొడ్డున ఉన్న కలెక్టరేట్ను ఊరు బయటకు తరలించి పాత కలెక్టరేట్ భవనాన్ని కూల్చి అక్కడ ఏం చేస్తున్నారో స్థానిక మంత్రి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు జితేందర్ రెడ్డి, పి.చంద్రశేఖర్, నాగు రావు నామాజీ,పద్మజా రెడ్డి, ఆచారి,జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మచారి,ఎన్.పి వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి, పాండురంగారెడ్డి, ఇద్దరి నరసింహులు, కొండయ్య, ఇతర జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ రేఖ నాయక్ కే ఖానాపూర్ టికెట్..?

**సిట్టింగ్ ఎమ్మెల్యేను ఓడించే అంత ప్రజా వ్యతిరేకత లేదు**

**మహిళా ఎమ్మెల్యేను పక్కన పెడితే ప్రతిపక్షాలకు అస్త్రం, పార్టీకి నష్టం**

**సెగ్మెంట్లలో గులాబీ బాస్ తాజా సర్వేలో బయటపడ్డ ఆసక్తికర అంశాలు**

**నియోజకవర్గంలో ప్రచారం చేసుకుంటున్న ఆ నలుగురు**

**సిట్టింగ్ ఎమ్మెల్యేకు ఇబ్బంది కలగకుండా ప్రచారం చేసుకోవాలని అధిష్టానం ఆదేశం**

**పనితనాన్ని బట్టి పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని సీనియర్లకు భరోసా**

**పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని సలహా**



**కామెర వెంకటస్వామి**
**మంచిర్యాల. బ్యూరో**

సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా తమకు రాష్ట్రంలో ఎలాంటి అనుకూలతలు ఉన్నవి . నియోజకవర్గంలో ఎలాంటి వ్యతిరేకత ఉంది. అని ఒకటికి పది సార్లు లెక్కలు వేసుకుని భలాలు,తమ బలహీనతలు బేరీజు చేసుకొని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారు. గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తారు. బలహీనమైన అభ్యర్థి ఉన్న నియోజకవర్గంలో తప్పనిసరి పరిస్థితుల్లో టికెట్ ఇవ్వాల్సి వస్తే ఆ అభ్యర్థి గెలుపు కోసం ప్రత్యేక వ్యూహాలను అమలు చేస్తారు. ఇప్పుడు ఖానాపూర్ నియోజకవర్గం లో అదే జరుగుతుందనేది రాజకీయ విశ్లేషణ. ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న వారు, సరిగ్గా పనిచేయని అసమర్థంగా ఉన్నవారు, అవినీతికి పాల్పడ్డ వారిపై వేటువేసి కొత్త వారికి టికెట్లు ఇస్తారు. అయితే ఖానాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే శ్యామ్ నాయక్ ను ఓడించే అంత వ్యతిరేకత స్టానిక ప్రజల్లో లేదని తేలిపోయింది. గులాబీ బాస్ తాజా సర్వేలో ఆసక్తికర అంశాలు బయటికి వచ్చినట్లు వినికిడి.

**టికెట్ రేసులో ఆ నలుగురు**

ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో మూడవసారి అధికారం దక్కించుకోవడంతో పాటు దేశ రాజకీయాల్లో చక్రం తింపాలని చూస్తున్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలని భావిస్తున్న కేసీఆర్ కు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం తప్పనిసరి. అందుకే ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను సమూలంగా తూడ్చి వేసి ప్రజల మద్దతు కూడగట్టాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో కేసిఆర్ ప్రభుత్వం కు వచ్చిన తెలంగాణ దశాబ్ద ఉత్సవాలు మంచి అవకాశం. ఐతే దీనిని క్రింది స్థాయి నాయకులు సరిగ్గా వినియోగించు కోలేకపోయారు. ఇటీవల నిర్మలకు వచ్చి వెళ్లిన కేసిఆర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని పదికి పది నియోజకవర్గాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలో ఖానాపూర్ లో సైతం అభ్యర్థిని మారుస్తారని ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే ఖానాపూర్ టికెట్టు కోసంసిట్టింగ్ ఎమ్మెల్యే జీమ్రా రేఖా శ్యాం నాయక్తో పాటు, మంత్రి కేటీఆర్ కు సన్నిహితుడిగా చెప్పుకునే భుక్యా జాన్సన్ నాయక్, జడ్పీ చైర్పర్సన్ రాథోడ్ జనార్ధన్, రిటైర్డ్ ఐఏఎస్ శర్మన్ నాయక్ తో పాటు మరికొందరు ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీని కోసం ప్రత్యేకంగా సర్వే నిర్వహించగా, ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది.

**పోటీ కాదు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.**

టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. మహిళా దినోత్సవాలు, మహిళ సంక్షేమం కోసం ప్రత్యేక వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో ఒక మహిళా మంత్రి కూడా లేకపోవడం వట్ల కేసిఆర్ ప్రభుత్వం తీవ్ర విమర్శలను ఎదుర్కొంటుంది. ఈ క్రమంలో మహిళా సెట్టింగ్ ఎమ్మెల్యేలను చిన్నచూపు చూడకూడదని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖానాపూర్ నియోజకవర్గం లో తమకే టికెట్ తక్కుతుందని ప్రచారం చేసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులపై సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ ఒక టీవీ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టికెట్ కోసం నియోజకవర్గంలో తిరుగుతున్న వారంతా ఒకే గూటి పక్షులమని , వారు తమ మిత్రులేనని పేర్కొన్నారు. ఎవరు టికెట్ ఆశించినా సరైన సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తగిన నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. తమ నియోజకవర్గంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, ఎమ్మెల్యేగా తాను చేసిన పనులను వారు ప్రజలకు వివరించడం తనకు లాభమేనని పేర్కొన్నారు. రెండు పర్యాయాలుగా తను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంలో టికెట్ ఆశించి చాలామంది వచ్చినప్పటికీ అధిష్టానం తననే గుర్తించిందని గుర్తు చేశారు. మరి ఈసారి కూడా తనకే టికెట్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలో ఎవరికి టికెట్ దక్కనుందో వేచి చూడాల్సిందే.

# ఉస్మానియా కొత్త భవనం

హైదరాబాద్, జూలై 31, :ఉస్మానియా జనరల్ హాస్పిటల్పై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయానికి వచ్చింది. ఓజీహెచ్ భవనాన్ని కూల్చివేసి కొత్త భనవాలు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్లో, కొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించడానికి పాత భవనాలు కూల్చివేయాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. జులై 27న సమర్పించిన అఫిడవిట్లో ప్రస్తుతం ఉన్న భవనం ఆసుపత్రికి పనికిరాదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. కొత్త భవనాలకు 35.76 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అవసరం అవుతుందని, కొత్తగా ఉ భవనం నిర్మాణం కోసం ఇతర నిర్మాణాలను కూల్చివేసే ప్రణాళికను వెల్లడించింది. మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆరోగ్య శాఖ అధికారులు, జీహెచ్ఎంసీ, ఎంఏ అండ్ యూడీ, ఆర్ అండ్ బీ, ఓజీహెచ్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. దీంతో గత ఎనిమిదేళ్లుగా ఓజీహెచ్ నిర్మాణంపై ఉన్న గందరగోళానికి ప్రభుత్వం ముగింపు పలికింది.ఉస్మానియా జనరల్ ఆసుపత్రి భవనం సురక్షితం కాదని, ఎటువంటి పరిస్థితుల్లో భవనం కూల్చివేతకు నిర్ణయం తీసుకున్నారో కారణాలను తెలిపింది. పాత భవనం ఎలాంటి రోగుల సంరక్షణకు పనికిరానిది, 35.76 లక్షల చదరపు అడుగుల ప్రత్యామ్నాయ ఆసుపత్రి అభివృద్ధికి ఉప భవనాలతో ఓజీహెచ్ భవనాన్ని తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ దాఖలు చేసిన అఫిడవిట్ పేర్కొంది. శిథిలావస్థలో ఉన్న భవనాలు తొలగించిడంతో ప్రస్తుతం ఓజీహెచ్లో పడకల సంఖ్య 1,100లకు పడిపోయింది. ప్రస్తుతం ఆస్పత్రికి వస్తున్న రోగుల సంఖ్య, పరిస్థితుల ప్రకారం ఆస్పత్రికి 1,812 పడకలు అవసరమని ఉ సూపరింటెండెంట్ డాక్టర్ ః. నాగేందర్ తెలిపారు1919లో హైదరాబాద్ చివరి నిజాం ఉస్మాన్ అలీఖాన్ ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని నిర్మించారు. తెలంగాణ ఏర్పడ్డాక 2015 జూలై 23న సీఎం కేసీఆర్ ఆస్పత్రిని సందర్శించి రోగుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. భవనాన్ని కూల్చివేసి రూ.200 కోట్లతో ఆధునిక ఆసుపత్రిని నిర్మించనున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనలో వివాదం మొదలైంది. సీఎం నిర్ణయానికి అనుకూలంగా, వ్యతిరేకంగా అనేక పిటిషన్లు, ఖఎఒలు దాఖలయ్యాయి. కొద్ది రోజులకు డెక్కన్ ఆర్కియాలజికల్ అండ్ కల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైకోర్టును ఆశ్రయించింది. 2010 నవంబర్ 3న జారీ చేసిన ఊ 313లో పేర్కొన్న విధంగా ప్రస్తుత నిర్మాణాలకు మరమ్మతులు చేయాలని, కొత్త భవనాలను నిర్మించాలని కోరింది. అంతకు ముందు ఉస్మానియా భవనాలపై అధ్యయనం కోసం ప్రభుత్వం జేఎన్టీయూ నిపుణులతో కమిటీ వేసింది. బాగు చేసినా ఐదేళ్ల కంటే ఎక్కువ కాలం ఉండబోదని నిపుణుల బృందం చెప్పడంతో కూల్చివేతకు తెలంగాణ ప్రభుత్వం మొగ్గు చూపింది. అయితే జేఎన్టీయూ నివేదికను ఇంటాక్ (భారతదేశం చారిత్రక కట్టడాలను పరిరక్షించడానికి కృషి చేసే ట్రస్ట్) తప్పు పట్టింది. ఇంటాక్ తమ ఇంజినీర్లను ఢిల్లీ నుంచి పిలిపించి మూడు రోజులు అధ్యయనం చేసింది. భవనం బలంగా, భద్రంగా ఉందని చాలా కాలం ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పైపైన దెబ్బతిన్నట్లు పేర్కొంది. ప్లాస్టరింగ్ పనులు చేసి అన్ని ఆధునిక సౌకర్యాలూ కల్పించవచ్చన్నారు. పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో కొత్త భవనాలు కూడా కట్టవచ్చొన్ని ఇంటాక్ ఇంజినీర్లు సూచించారు.

## హరీష్, కేటీఆర్ లకు మెజార్టీ తగ్గుతుందా..?

హైదరాబాద్, జూలై 31, :బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు సీక్రెట్గా చేయించుకుంటున్న అనేక అంతర్గత సర్వే నివేదికలు మీడియాకు 'లీక్' అవుతున్నాయి. ఈ సారి సుమారు 50 నియోజకవర్గాలలో సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్రమైన అధికార వ్యతిరేకతను ఎదుర్కొనబోతున్నారని సర్వేలు చెబుతున్నాయి. వీరిలో 20 నుంచి 25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఈ ఏడాది డిసెంబర్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదు. ఈ సర్వే రిపోర్టులు వరుసగా బీఆర్ఎస్లో 'బిగ్ షాట్స్' కేసీఆర్ కుమారుడు, మేనల్లుడు అయిన మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు గురించి ఏమి చెబుతున్నాయనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. తమ రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఓటమిని చవిచూడని రికార్డు హరీష్, కేటీఆర్లదే. 2004 నుంచి సార్వత్రిక ఎన్నికలు, ఉపఎన్నికలు కలిపి హరీశ్ రావు సిద్ధిపేట నుంచి వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాగా, 2008 నుంచి సార్వత్రిక ఎన్నికలు, ఉప ఎన్నికలతో సహా సిరిసిల్ల నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు కేటీఆర్. నిజానికి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన ఘనత హరీష్, కేటీఆర్లదే. హరీష్ అత్యధికంగా 1,18,699 ఓట్ల మెజారిటీ సాధించి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవగా, కేటీఆర్ 88,886 ఓట్ల భారీ మెజారిటీతో 3వ స్థానంలో నిలిచారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో సిరిసిల్ల నుంచి పోటీ చేసిన తొలి ఎన్నికల్లో కేటీఆర్ కేవలం 171 ఓట్ల తేడాతో గెలుపొందడం గమనార్హం...





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 01, ఆగష్టు 2023

## నాన్నా.. నౌకరచ్చిందే

ఎలివాడల ఎతలు వడ్తూ, వరి శేన్లల్ల పరిగేరుతూ పబ్బం గడుపుకొంటున్న కుటుంబం మాది. అంటే అర్థమయ్యే ఉంటుంది, నేను మాదిగ వర్గానికి చెందిన బిడ్డను అని. మక్క గట్క, నూకల బువ్వ, నీళ్ల చారే రోజు మా కడుపు నింపేటియి. ఎన్నడన్న ఓ రోజు అన్నంఅందుతే ఆ రోజు మా ఇంట్ల, సారీ మా గుడిసెల పెద్ద పండుగే. ఓ రోజు శుక్లారం నాత్రిపూట అదే గుడిసెల ఓ మూలగ్గూసొని వయిలు సదువుకుంటున్న. అరేయ్ 'బాపుగా నాన్న కారటేసిండు రారా, ఆ ముచ్చటేందో సదివినిపిస్తువు' అని పిలుస్తనే ఉన్నది అవ్వ కందుకూరి తారమ్మ. 1992ల అనుకుంటా.. నేను మా కన్నారం జిల్లా మానకొండూర్‌లోని పెద్ద బల్లె ఆరో తరగతి సదువుతున్న. నాయినమ్మ నర్సమ్మ 'అద్దురా కొడుకా, ఏ దేశం బోవుడొద్దు.. నువ్విక్కన్నే ఉండు. నాకు శేతనైనకాడికి నేన్‌జేసి వెడ్తా' అని ఏడుస్తనే ఉన్నది. దాని రాగానికి మా రాగం గూడ (అవ్వ, ఇద్దరు అక్కాచెల్లెండ్లు, మేం ఇద్దరం అన్నదమ్ములం) తోడైంది. మా ఇంటిల్లిపాది ఏడ్పు బైటికినిపిస్తున్నది. నాడు మా కన్నీళ్ల మజ్జన నాన్న కందుకూరి భీమయ్య సౌదీకి వోయిండు. సౌదీ వోయినప్పటి నుంచి నాన్న నెలకోసారి మాకు కారటేసేటోడు. ఆ కారట సదివి మేం తిరిగి నాన్నకు కారటేసేటోళ్లం. కారట రాంగనే ఎప్పట్లెక్కనే అవ్వకు పానమాగుతలేదు. 'ఎట్లున్నడో ఏమో.. నా పెనిమిటి' అని రందివడ్తనే ఉన్నది. నేను వొయ్యి అవ్వ చేతిలకెల్లి కారట దీసుకొని సదువుడు షురూ జేసిన. 'తారవ్వా%ౌా% నీ పెనిమిటి భీమయ్యను మాట్లాడుతున్న. నేనిక్కడ మంచిగనే ఉన్న, మీరక్కడ ఎట్లున్నరో ఈ కారట ముట్టినంక జెప్తూ బాపుగాన్ని మళ్లో కారటెయ్యిమను. ఇప్పటికైతే మూణ్నెల్ల జీతం ఓ 10 వేలు పంపు తున్న. లూటీమాఫ్ కర్సు వెట్టకు. పోరగాండ్లను మంచిగ సద్విపియి, మనమెట్లాగూ కొత్త బట్టలు తొడుక్కోలె, ఆల్లు ఈల్లు ఇచ్చిన పాత బట్టలే మనకు పండుగ బట్టలైనయి. మన లెక్కనే మన పోరగాండ్లు గూడ బతుకాల్నా? అట్లస్సల్కే బతుకొద్దు. ఈ సద్దుల బతుకమ్మకు మన పోరగాండ్లకు సక్కదనాల బట్టలు వట్టియ్యి. అరేయ్ బాపు నువ్వు సర్కారు కొల్వు జెయ్యాల్రా' అని నా కోసం సెపరేట్‌గా రెండు లైన్లు ఎక్కువనే రాపిచ్చిండు నాన్న. నాన్న నాడు రాసిన కారట నన్ను సర్కారు నౌకరి దిక్కు నడిపిచ్చింది. అందుకే మెకానికల్ ఇంజినీరింగ్ దాన్క సదువుకున్న. మెకానికల్ ఇంజినీరింగ్ అయిపోంగనే ఓ ప్రైవేట్ కంపెనీల కొల్వు జేస్తూనే సర్కారు నౌఖరి కోసం సిద్ధమైన. 2012 నాటి ఏపీ ప్రభుత్వం ఏపీపీఎస్సీ ద్వారా వీఆర్‌ఏ నౌఖర్ల కోసం నోటిఫికేషన్ ఏస్తే అన్ల వీఆర్‌ఏ నౌఖరి గొట్టిన. నాడే నెలకు 16 వేల జీతం వచ్చే ప్రైవేటు కొల్వుకు రాజీనామా జేసి నాన్న కల నెరవేర్చాలనే కసితో వీఆర్‌ఏ కొల్వుల జాయిన్ అయిన. ఫస్టు నెల జీతం రూ.3 వేలు. మొదుగాళ్ల ఏం అనిపియ్యలే గని, ఓ ఏడాది కొల్వు జేసినంక నాడు కూడవెట్టుకున్న పైసలన్నీ కాలం కరిగిపోయినట్టే కరిగిపోయినయి. అప్పటికే నాకు పెండ్లయి ముగ్గురు పోరగాండ్లు గూడ అయిర్రు. ఇరువై ఆరేండ్లు సౌదీల కొల్వు జేసిన నాన్న అరిగోస వడ్డడట. తిండిలేక తిప్పల వడ్డడట. నిద్ర వోగొట్టుకొని నైట్ డ్యూటీలు జేసిండట.. 'నా కొడుక్కేంది సర్కారు నౌకరి. నన్ను బంగారం లెక్క సూసుకుంటడు'ని మరీ చెప్పొచ్చిండట సౌదీల. ఇమానం దిగనే లేదు, నన్ను అల్మకున్న నాన్న 'నాకిగ శాతనైత లేదు బిడ్డా' అని గట్టిగ ఏడ్వవట్టిండు. 'నీకెందుకు నాన్న నేను లేనా' అని ధైర్నం జెప్పి ఇంటికి దోల్కచ్చిన. పేరుకే వీఆర్‌ఏ కొల్వు, దాన్ల కొత్త మిగులదని రాన్రాను నాన్నకు గూడ అర్థమైంది. రూ.3 వేలున్న నా జీతం రెండేండ్లయినంక ఆరు వేలయింది. అయినా, మా జీవితంల మాత్రం మార్పు రాలె. ఈ నౌకరిని నమ్ముకుంటే నా కుటుంబం రోడ్డుమీద వడే పరిస్థితి అస్తదని నాకర్థమైంది. అందుకే నాన్న రెక్కల కట్టంతోని సంపాయించిన ఎకురం భూమిల లిల్లీపూల పంట వండిచ్చిన. ఆ లిల్లీ పూల పంటను నాన్న, అవ్వ, నా పెండ్లాం జూసుకునేటోళ్లు. నేను నా వీఆర్‌ఏ కొల్వు జూసుకునేటోన్ని. వీఆర్‌ఏ నౌకరి పర్మినెంటయితే మావోని జీవితం సక్కగైదనే ఆశ బగ్గుండే మా నాన్నకు. అదే రంది మస్తు వెట్టుకున్నడు. 2022, జూన్ 15న గుండెపోటొచ్చి జీవిడిసిండు. నాన్న జరిగిపోయి గూడ ఏడాది దాటింది. మా బతుకులు గింతే, ఇగ మారయని మైండ్‌ల ఫిక్సయిన. 'హల్లో.. కందుకూరి బాపుదేవ్, సన్నాఫ్ భీమయ్యనా?' అని మొన్ననే కలెక్టరేట్ నుంచి ఫోన్జేసి అడిగిర్రు. 'అవును' అన్జెప్పిన. 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' ఉంది రమ్మని విల్శిర్రు. కేసీఆర్ ఇట్లా వీఆర్‌ఏలను క్రమబద్ధీకరిస్తున్నమని చెప్పిండో లేదో, తెల్లారి నుంచి ఆ పని పట్టాలెక్కింది. ఇప్పుడు నేను ప్రభుత్వ ఉద్యోగినని సగర్వంగా ఫీలయితున్న. 'నాన్నా% నా నౌకరి పర్మినెంటయిందే' అని మన్నుల నాన్నను తల్సుకుంట ఉంటనే ఉన్న. ప్రభుత్వం వీఆర్‌ఏ వ్యవస్థను రద్దుజేసింది. మామూలుగైతే ఏ ప్రభుత్వ వ్యవస్థను రద్దుజేసినా అన్లున్న ఉద్యోగులు ఆగమైపోతరు, రోడ్డు మీద వడ్తరు. కనీ మమ్మల్ని కంటికి రెప్పలా సూసుకున్నడు ముఖ్యమంత్రి కేసీఆర్ సార్. ఒక్క నన్నే గాదు, నా అసొంటి 20, 555 మంది వీఆర్‌ఏలను క్రమబద్ధీకరించి ప్రభుత్వ వ్యవస్థల కలుపుకొన్నడు. నాయినమ్మ నర్సవ్వకు తొంబైకి పైనే ఉంటది వయస్సు. నౌకరి పర్మినెంట్ అయిన విషయాన్ని దానికి జెప్పి, మన కేసీఆరే ఈ పన్జేసిండని జెప్పిన. మస్తు ఖుషీ అయింది. మీ 'నాన్న భీమయ్య ఉంటే ఎంత సంబురపడునోరా' అని మస్తు బాధవడ్డది. 'ఇగ్గొ గీ కేసీఆర్ పైసల్ దీస్కొని పోరగాండ్లకేమన్న కొనుక్కరాపోరా' అని తన పింఛిన్ పైసల్ చేతిల వెట్టింది. 'నాన్న లేకుంటేందే? ఆయన ఆశీస్సులు కేసీఆర్ రూపంలో మనకెప్పుడూ ఉంటయి' అని నీళ్లు కారుతున్న నాయినమ్మ కండ్లను తుడ్శిన.

# వాస్తవికత లోపించిన విధానాలు

ప్రధాని మోదీ ఈ మధ్య తన అమెరికా పర్యటనలో అధ్యక్షుడు బైడెన్‌తో చర్చల సందర్భంగా, వేరే సందర్భాల్లోనూ భారతదేశంలో అమెరికా పెట్టుబడుల అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ఈ విషయంలో ఇప్పటికే దేశీయంగా 2014, సెప్టెంబర్‌లో ఆవిష్కరించిన 'మేకిన్ ఇండియా'తో పాటుగా, దాని కొనసాగింపుగా గత 2, 3 సంవత్సరాల నుంచి ప్రారంభించిన పీఎల్‌ఐ (ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు) పథకంపైన ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నది. ఇక, మానవ వనరుల నిపుణతల విషయంలో మనం చాలా బలహీనంగా ఉన్నాం. ఈ దిశగా స్కిల్ ఇండియా వంటి కార్యక్రమాలు వచ్చినా, అవి ఇప్పటికి కూడా పెద్దగా ఫలితాలను చూపలేక పోతున్నాయి. ప్రస్తుతం కొత్తగా ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో నిపుణుల శిక్షణకు కృషిచేసే ప్రయత్నాలు మొదలవుతున్నాయి. కనీసం ఈ శిక్షణలు అయినా తానెక్కే రైలు జీవితకాలం లేటు అన్నట్టుగా ఉండవని ఆశిద్దాం! మూడోది యువజనులు అధికంగా ఉండటం. ఇది మన దేశానికి వరంగా ఉండాలంటే వారికి మనం తగిన ఉపాధిని కల్పించగలగాలి. దానికిగాను వారందరికీ తగిన నిపుణతలూ, విద్యను అందించగల పరిస్థితి ఉండాలి. కానీ దురదృష్టవశాత్తు నేడు అది లోపించింది. వాస్తవ పరిస్థితులను గమనిస్తే అటు 'మేకిన్ ఇండియా'లో కానీ, ఇటు 'పీఎల్‌ఐ'లో కానీ నేటివరకు ఆశించినంత ఫలితాల్లేవు. 2023 ఆర్థిక సంవత్సర కాలంలో దేశంలోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2022తో పోలిస్తే 22 శాతం తగ్గాయి. అలాగే దేశ స్థూల జాతీయోత్పత్తిలో సరుకు ఉత్పత్తిరంగం తాలూకు వాటాను కనీసం 25 శాతానికి చేర్చాలన్న ఆశలు కూడా ఇప్పటివరకు అడియాసలుగానే మిగిలిపోయాయి. నిజానికి, కొవిడ్ అనంతర కాలంలో దేశంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలు భారీగా దెబ్బతినడంతో కోట్లాది మంది నగర ప్రాంత కార్మికులు, తిరిగి గ్రామీణ వ్యవసాయంపై ఆధారపడటం పెరిగింది. ఫలితంగా, ప్రస్తుతం దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం వాటా కాస్త పెరిగింది. ఇది కచ్చితంగా తిరోగమనమే. ఎందుచేతనంటే, వ్యవసాయ రంగంలో ఇప్పటికే అవసరానికి మించిన స్థాయిలో దేశీయ మానవ వనరులు కేంద్రీకృతమై ఉన్నాయి. ఇతరేతర ఆర్థిక రంగాల్లో ఉపాధిని పొందే అవకాశాలు రాక, లేక కోటానుకోట్ల మంది నేడు వ్యవసాయ రంగంలోనే చిక్కుకొని ఉండిపోయారు. ఈ పరిస్థితిని మార్చగలగడంలో అటు 'మేక్ ఇన్ ఇండియా' కానీ, ఇటు 'పీఎల్‌ఐ' కానీ పెద్దగా ఫలితాలను సాధించలేదు. పీఎల్‌ఐ కింద ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ప్రధానంగా 14 రంగాలను ఎంపిక చేశారు. వాటిలో ఎలక్ట్రానిక్స్ రంగం, ఫార్మా రంగం వంటి కొద్దిపాటి రంగాల్లో మాత్రమే ఈ పథకం కొంత ప్రభావాన్ని చూపగలిగింది. ఆ మేరకు దేశం నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతుల వంటివి భారీగా పెరిగాయి. కానీ, ప్రస్తుతం దేశంలో మొబైల్ తయారీరంగంలో జరుగుతోంది– కేవలం విదేశాల నుంచి దిగుమతి చేసుకొన్న విడిభాగాల అసెంబ్లింగ్ మాత్రమేనని, పూర్తిస్థాయి దేశీయ ఉత్పత్తి కాదనే విమర్శలున్నాయి. అలాగే, నేటి వరకు పీఎల్‌ఐ పథకం ఆశించిన స్థాయిలో ఉపాధి కల్పన దిశగా సాధించింది కూడా పెద్దగా ఏమీ లేదనే విమర్శలూ ఉన్నాయి. మరి, ఈ పరిస్థితికి కారణాలేమిటి? మనం మన దేశీయ సరుకు ఉత్పత్తిరంగాన్ని ఎందుకు ముందుకు తీసుకువెళ్లలేకపోతున్నాం? దీనికి కారణాలనేకం. ముఖ్యంగా మోదీ ప్రధాని అయిన తర్వాత మేకిన్ ఇండియా కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ, ప్రస్తావించిన భారతదేశం తాలూకు మూడు ప్రధాన బలాలుగా చెప్పుకున్నవాటిలో 1. దేశీయ డిమాండ్, 2. ప్రజాస్వామిక దేశం కావటం, 3. ప్రపంచంలోనే యువజనులు అత్యధికంగా ఉన్న దేశం కావడం అనేవి ఉన్నాయి. దేశంలో పారిశ్రామిక ఎదుగుదలకు ఈ మూడు అంశాలను ప్రధాన ఇతివృత్తంగా లేదా మన బలంగా మోదీ భావించారు. మరి, ఈ లెక్కన 2014లో ప్రకటించిన మేకిన్ ఇండియా అనంతరం – ఈ మూడు అనుకూలతలతో, భారత్ పారిశ్రామికంగా గణనీయంగా పురోగమించి ఉండవలసింది. కానీ అది జరగలేదు. పారిశ్రామిక ప్రగతి ఇప్పటికీ మనకు ఎండమావిగానే మిగిలిపోయింది. దీనికి కారణాలేమిటి? మొదటగా, పైన పేర్కొన్న మూడు అనుకూలతల్లో ఒకటైన దేశీయ డిమాండ్‌ను చూద్దాం. డిమాండ్ అనేది ప్రధానంగా ప్రజల ఆదాయాలు. తద్వారా వారి కొనుగోలు శక్తిపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం మన దేశంలో లోపించింది ఇదే. ఉదాహరణకు దేశంలోని అత్యధిక శాతం జనాభా అయిన రైతాంగ కుటుంబాల నెలవారీ సగటు ఆదాయం ఇప్పటికీ రూ.10,218 మాత్రమే ఉన్నది. ఈ మొత్తం దేశీయ తలసరి ఆదాయం కంటే కూడా తక్కువగానే ఉన్నది. అంటే సగటున ఐదుగురు సభ్యులున్న దేశీయ రైతువారీ కుటుంబాల ఆదాయాలు అతి తక్కువ స్థాయిలో ఉన్నాయి. ఈ ఆదాయంలో కూడా సింహభాగం, సాగుబడి నుంచి కాక ఇతరేతర (పశు పోషణ, కూలీ పనులకు వెళ్లడం తదితర) ఆదాయ మార్గాలపై ఆధారపడి ఉన్నది. కాగా, ప్రస్తుతం తాజా గణాంకాల ప్రకారం సుమారు 16 నెలలకు పైగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద జనాల వేతనాలు (మార్చి 31, 2023 గణాంకాలు) కుంచించుకు పోతున్నాయి. దీనికి ఒక ప్రధాన కారణం ఒకప్రక్కన గ్రామీణ పేదల వేతనాలలో పెరుగుదల లేకపోవడం, మరోప్రక్క ద్రవ్యోల్బణం వారి కొనుగోలు శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తూ ఉండటం. ఈ సందర్భంలోనే, జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న కూలీ డబ్బు దేశీయ కనీస వేతనం కంటే తక్కువ స్థాయిలో ఉండటాన్ని కూడా గమనించవచ్చు. దేశంలోని నగర ప్రాంత జనాభా ఆదాయాలు కూడా కొవిడ్ అనంతర కాలంలో తీవ్రంగా ప్రభావితమయ్యాయి. నిరుద్యోగం పెరగడం, వేతనాల పతనం, ధరల పెరుగుదల వంటివన్నీ కూడా నగర ప్రాంతాల ప్రజల కొనుగోలు శక్తి పతనం వెనుక ఉన్నాయి. ఈ కారణాల చేతనే నేడు దేశీయంగా డిమాండ్ భారీగా పతనమవుతున్నది. ఈ క్రమంలోనే, టోకు ధరల సూచి జూన్ 2023 నాటికి మూడు నెలలుగా అధోముఖంగా సాగుతున్నది. ఫలితంగా 4.12 శాతం పతనంతో జూన్‌లో టోకు ధరల సూచి ఎనిమిదేండ్ల కనిష్ఠ స్థాయిలో ఉన్నది. సరుకులకు, సేవలకు డిమాండ్ పతనం వల్ల వాటి ధరలు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో టోకు ధరల సూచిలో కనపడుతున్న ఈ 'ప్రతికూల ద్రవ్యోల్బణం' అనేది, రిటైల్ ద్రవ్యోల్బణంలో కూడా కనపడే అవకాశమే అధికం. అంటే, సామాన్య జనం కొనుగోళ్ల స్థాయిలో కూడా మరింతగా దిగజారుడు సంభవించి – అది ద్రవ్యోల్బణం ప్రతికూల దిశగా (మైనస్‌లోకి) వెళ్లే ప్రమాదం కూడా ఉన్నది. ఇది అధిక ద్రవ్యోల్బణం కంటే కూడా ప్రమాదకరమైన పరిస్థితి. ఈ స్థితిలో దేశీయ డిమాండ్ అనేది, దేశంలో పారిశ్రామిక ప్రగతికి ఊతాన్నిచ్చేదిగా ఉండజాలదు. ఇక మోదీ ప్రస్తావించిన రెండవ అంశం, మన దేశం ప్రజాస్వామ్య దేశం కావడం. ఈ అంశం ప్రాతిపదికనే, ప్రధానంగా నేడు అమెరికా వంటి పాశ్చాత్య ధనిక దేశాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్న సరుకు ఉత్పత్తి రంగంలోని గణనీయమైన భాగాన్ని 'చైనా ప్లస్ వన్' పేరిట భారతదేశం వంటి దేశాలకు మళ్లించాలని కోరుకుంటున్నాయి. పాశ్చాత్య దేశాల ఈ విధానం, మన దేశంలో పారిశ్రామికీకరణకు కలిసి వస్తుందనేది మన ప్రభుత్వ అంచనా. అయితే, ఇప్పటివరకు 'చైనా ప్లస్ వన్'లోని ప్లస్ వన్‌గా అంటే, చైనా నుంచి తరలివెళ్లే పరిశ్రమలను ఆకట్టుకోవడంలో మనం పెద్దగా విజయవంతం కాలేదు. ఆ దిశగా మనకు వియెత్నాం వంటి దేశాల నుంచి బలమైన పోటీ వస్తున్నది. అలాగే, నేడు మనం పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్న అమెరికా వంటి దేశాల్లో కూడా పరిస్థితులు మారుతున్నాయి. ఆ దేశంలో నేడు పారిశ్రామిక సంస్థలకు కొత్త పారిశ్రామిక పెట్టుబడులకు భారీగా ప్రోత్సాహకాలను ఇస్తున్నారు. అమెరికా ప్రభుత్వం, గతంలోని మార్కెట్ ఆధారిత విధానాల స్థానంలో నేడు – ప్రభుత్వ ప్రోత్సాహకాలూ, పారిశ్రామిక విధానాల ప్రాతిపదికన దేశంలో పారిశ్రామికరంగానికి తిరిగి ఊపిరులూదే ప్రయత్నం చేస్తున్నది. ఈక్రమంలోనే.. యూరప్ దేశాల నుంచి కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు అమెరికాకు తరలిపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. ఫలితంగా, ఈ స్థితిని తట్టుకోగలిగేందుకు గాను అమెరికాకు ధీటుగా తమ దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహకాలను ఇచ్చుకునే ప్రయత్నాలను యూరోపియన్ యూనియన్ దేశాలు చేస్తున్నాయి. అదీ కథ! కాబట్టి మనది ప్రజాస్వామ్య దేశమా కాదా అన్నది పెట్టుబడులను ఆకట్టుకోవడంలో ప్రస్తుతం ప్రశ్న కాదు. అసలు ప్రశ్నలల్లా నేటి పోటీ ప్రపంచంలో పెట్టుబడుల కోసం ఇతర దేశాలకు ధీటుగా మన దేశం రాయితీలను ఇవ్వగలదా? మౌలిక సదుపాయాలను సమకూర్చగలదా? అలాగే, నిపుణులైన కార్మికులను, ఉద్యోగులను పారిశ్రామిక రంగానికి అందుబాటులో ఉంచగలదా? అనేవి మాత్రమే. ఈ విషయంలో చూస్తే మౌలిక సదుపాయాల కల్పనలో మనం కొంతమేర ప్రగతిని సాధించగలిగినా, ఇంకా చేయవలసింది చాలా ఉన్నది. ఇప్పటికీ దేశంలో సరుకుల ఎగుమతికి అవుతున్న రవాణా వ్యయం (లాజిస్టిక్స్) సుమారుగా 13 శాతంగా (అంటే వంద రూపాయల సరుకు ఖరీదులో సుమారు 13 రూపాయలుగా) ఉన్నది. కాగా, ఈ లాజిస్టిక్స్ వ్యయం నగటు అంతర్జాతీయంగా 7–8 శాతంగా ఉంది. ఫలితంగా మన దేశ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లలో చౌకధరల పోటీని తట్టుకోవడం కష్టమవుతున్నది. ఇక, మానవ వనరుల నిపుణతల విషయంలో మనం చాలా బలహీనంగా ఉన్నాం. ఈ దిశగా స్కిల్ ఇండియా వంటి కార్యక్రమాలు వచ్చినా, అవి ఇప్పటికి కూడా పెద్దగా ఫలితాలను చూపలేక పోతున్నాయి. ప్రస్తుతం కొత్తగా ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో నిపుణుల శిక్షణకు కృషిచేసే ప్రయత్నాలు మొదలవుతున్నాయి. కనీసం ఈ శిక్షణలు అయినా తానెక్కే రైలు జీవితకాలం లేటు అన్నట్టుగా ఉండవని ఆశిద్దాం! మూడోది యువజనులు అధికంగా ఉండటం. ఇది మన దేశానికి వరంగా ఉండాలంటే వారికి మనం తగిన ఉపాధిని కల్పించగలగాలి. దానికిగాను వారందరికీ తగిన నిపుణతలూ, విద్యను అందించగల పరిస్థితి ఉండాలి. కానీ దురదృష్టవశాత్తు నేడు అది లోపించింది. అంతిమంగా నేడు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పతనమవుతున్న కాలంలో దేశంలో పారిశ్రామిక ప్రగతి కోసం ప్రయత్నించడం కష్టసాధ్యమైన పని. ప్రస్తుతం మన దేశంతో పాటుగా చైనా ఎగుమతులు కూడా భారీగా పడిపోతున్నాయి. ధనిక దేశాల్లో సంక్షోభ వాతావరణం, ఆర్థిక స్థితిగతుల దిగజారుడు, ప్రజల కొనుగోలు శక్తి పతనం వంటివన్నీ దీనికి కారణం. దేశీయంగా కూడా ప్రజల కొనుగోలు శక్తి దిగజారుడు గురించి ముందుగానే ప్రస్తావించుకున్నాం. ఈ నేపథ్యంలో, దేశంలో ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు పరస్పర ఆధారిత మూడు ప్రధాన మార్గాలున్నాయి. వాటిలో ఒకటి వ్యవసాయ రంగంలోని వారి ఆదాయాలను పెంచగలగడం. అంటే, కనీస మద్దతు ధర వంటి వాటి దిశగా పెద్ద ముందడుగులు వేయగలగాలి. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో చిత్తశుద్ధి అవసరం. అంతకుమించి, నగర ప్రాంతాలకూ జాతీయ ఉపాధి హామీ పథకం తరహా కార్యక్రమాలు అవసరం. ఇక రెండవది సంపద పన్ను. ప్రస్తుతం దేశంలో ఆర్థిక అసమానతలు గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశీయంగా బిలియనీర్లపై సంపద పన్ను విధించడం అవసరం. దాని ద్వారా సమకూరే వనరులను నూటికి 99 శాతం జనం బాగుకోసం ఖర్చుపెట్టవచ్చు. దానివల్ల దేశానికి అదొక ఆర్థిక ఉద్దీపనగా ఉంటుంది. ఫలితంగా, మనం నేటి మాంద్య స్థితిని అధిగమించే అవకాశం వస్తుంది. ఇక మూడవది కార్మికులు, ఉద్యోగుల వేతనాలను ద్రవ్యోల్బణంతో ముడిపెట్టి, తదనుగుణంగా నిజ వేతనాలు రక్షణ పొందేలా చర్యలు తీసుకోవడం కూడా ప్రస్తుతం తక్షణ అవసరం. ఇది మాత్రమే పడిపోతున్న గ్రామీణ పేదల ఆదాయాన్ని, నగర ప్రాంత ప్రజల కొనుగోలు శక్తిని కాపాడగలదు. ఇలాంటి చర్యలు మాత్రమే దేశీయంగానే డిమాండ్‌ను కల్పించి మేకిన్ ఇండియా, దాని కొనసాగింపు అయిన పీఎల్‌ఐ పథకాలకు విజయాన్ని సాధించిపెట్టగలదు. వియెత్నాం వంటి దేశాలకు భిన్నంగా భారతదేశం జనాభా రీత్యా చాలా పెద్దది కావడమనే అంశాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలంటే దానికిగాను రాశి దృష్ట్యానే కాకుండా ప్రజల నిపుణతలు, విద్య, కొనుగోలు శక్తి వంటి వాసి సంబంధిత అంశాల్లో కూడా మనం ముందడుగు వేయగలగాలి.




## తాండూర్ మున్సిపల్ సాదారణ సమావేశం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ మున్సిపల్ సాదరణ సమావేశం సోమవారం రోజు అరుపులు కేకలతో జరిగింది. మున్సిపల్ చైర్మన్ స్వప్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం సమస్యలపై వేడివేడిగా జరిగింది. 18 మంది మున్సిపల్ కార్మికుల జీతాలు గత నాలుగు సంవత్సరాలు నుండి రావడం లేదని ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ గేట్ దగ్గర మున్సిపల్ సమావేశం కార్యాలయం గది ముందలకు వచ్చి ధర్నా కార్మికులు కూర్చున్నారు. వారు నాయకులు నిర్లక్ష్యం చేయడంతోనే నాలుగు సంవత్సరాలు జీతాలు రావడం లేదని ఆందోళన చేశారు. వెంటనే జీతాలు ఇవ్వాలని కోరారు. రాకపోతే ఆత్మహత్య చేసుకోవాల? ప్రశ్నించారు. సమావేశం మధ్యలో మున్సిపల్ చైర్మన్ కమిషనర్ చైర్మన్, కౌన్సిలర్లు, వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ స్వప్న మాట్లాడుతూ గత మున్సిపల్ సమావేశంలోనే ఆమోదించామని మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించిందని జీతాలు అందించే బాధ్యత కమిషనర్ అందిస్తానని ఒప్పుకున్నారని ఆ కమిషనర్ బదిలీ కావడంతో కొత్త కమిషనర్ వచ్చారని ఇన్నాళ్లు కమీషనర్ లేకపోవడంతోనే జీతాలు ఆగావని జీతాలు వచ్చే విధంగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. జీతాలు రావడంలేదని మా కార్యకర్తలు కూడా చెప్పారని తమకు జీతాలు వచ్చే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఇస్తామని హామీ ఇచ్చి మున్సిపల్ సమావేశంలో పాల్గొనడానికి వెళ్లిపోయారు. మున్సిపల్ కార్మికులు సమావేశమాల ముందే బైటాయించారు. మున్సిపల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న కమీషనర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు కౌన్సిలర్లు శోభ రాణి. ప్రభాకర్ గౌడ్, సోమశేఖర్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## చిదేడు ప్రాథమిక పాఠశాలకు బెంచిలను అందజేసిన జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహింపట్నం జూలై తేది 31ప్రజాపాలన ప్రతినిధిఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని చీదేడు గ్రామ ప్రాథమిక పాఠశాలకు 30 బెంచిలను తన సొంత నిధులతో అందజేసిన మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి, ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సంవత్సరం పదవ తరగతి స్టడీ మెటీరియల్ అందజేశామని అదేవిధంగా మంచాల మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో బెంచిలను తమ సొంత నిధులతో అందజేశామని అన్నారు, చీదేడు ప్రాథమిక పాఠశాలల నూతన సదుపాయాలతో నిర్మించిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థుల సౌకర్యార్థం 30 బెంచీలను అందజేశామన్నారు, విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమాకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుమల్, ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,మరియు వారి తల్లిదండ్రులు బెంచీలు అందజేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ జడ్పిటిసి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సదరం స్లాట్ బుకింగ్ సమయాన్ని పెంచాలి




శంకరపట్నం జూలై 31 ప్రజాపాలన రిపోర్టర్: వికలాంగులకు పింఛన్ సౌకర్యం కల్పించే నిర్ధారణ పరీక్షల నిమిత్తం మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవడానికి పది నిమిషాల సమయమే కేటాయించడంతో బాధితులు సదరం స్లాట్ బుకింగ్ చేసుకోలేకపోతున్నారని జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగుని అభిలాష్ ఆవేదన వ్యక్తం చేశారు. శంకరపట్నం మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ఉన్నత స్థాయి అధికారులు సదరం బుక్ చేసుకోవాల్సిన సమయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో తగ్గిన పులులు



హైదరాబాద్, జూలై 31, :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్దపులుల సంఖ్య భారీగా పెరిగింది. 2018లో చేపట్టిన గణనలో 48 మాత్రమే ఉండగా.. ప్రస్తుతం అవి 63కి చేరాయని 2022 రిపోర్టుల ద్వారా తెలిసింది. ఈ లెక్కల ప్రకారంలో ఏపీలో నాలుగేళ్ళ కాలంలో పులుల అభివృద్ధి గణనీయంగా జరిగిందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎన్టీసీయే 'స్టేటస్ ఆఫ్ టైగర్ కో-ప్రెడేటర్స్ అండ్ ప్రే ఇన్ ఇండియా 2022'ని శనివారం విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఏపీలో పులుల సంఖ్య 2018లో 48 ఉండగా.. 2022లో 63కి పెరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో 2018లో 26 నుండి 2022లో 21కి తగ్గింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ లో పెద్ద పులుల సంఖ్య బాగా పెరిగింది. అందులో 15 పెద్ద పులులు కొత్తగా వచ్చి చేరాయి. అయితే తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉంది. తెలంగాణలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య పెరగగా.. మొత్తంగా చూసుకుంటే రాష్ట్రంలో పులుల సంఖ్య తగ్గింది. ఎన్టీసీయే నివేదికలో, "జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణా రాష్ట్రాల్లో పులుల సంఖ్య బాగా తగ్గింది. ఈ రాష్ట్రాలలో పులుల సంరక్షణపై పటిష్ట చర్యలు తీసుకుని.. రక్షిత ప్రాంతాలలో వేటను అరికట్టడం, పులుల నివాసానికి చర్యలు చేపట్టడం.. వంటి కార్యకలాపాలు చేస్తే ఇప్పటికీ పులుల జనాభాను పునరుద్ధరించే అవకాశాలు ఉన్నాయి. పులులు కవాల్ టైగర్ రిజర్వ్, తెలంగాణలోని చెన్నూరు, ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీ వెంకటేశ్వర నేషనల్ పార్క్ లో ఇప్పుడు లేవు." అని ఉంది. నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ మేనేజ్‌మెంట్ ఎఫెక్టివ్‌నెస్ ఎవాల్యుయేషన్ (ఎంఈఈ)లో 82.5 స్కోర్‌ను సాధించింది. ఇది గత నాలుగేళ్లలో గుడ్ నుండి వెరీ గుడ్‌కి చేరుకుంది. ఇది దేశంలో బాగా సంరక్షణ చర్యలు తీసుకున్న 24వ టైగర్ రిజర్వ్. ఆర్మాబాద్ టైగర్ రిజర్వ్ ఎంఈఈలో 78.7 స్కోర్ సాధించింది, ఇది గుడ్ నుండి నుండి వెరీ గుడ్ కేటగిరీకి మారింది. ఇది దేశంలో బాగా సంరక్షణ చర్యలు తీసుకున్న 28వ టైగర్ రిజర్వ్. కవాల్ టైగర్ రిజర్వ్ ఎంఈఈలో 74.2 స్కోర్ చేసింది, కవాల్ 34వ స్థానంలో ఉంది. 2012లో కవల్ తెలంగాణ 2,015 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో, తెలంగాణలోని అమ్రాబాద్‌ను 2015లో 2,611 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంతో టైగర్ రిజర్వ్‌గా ప్రకటించారు. నాగార్జునసాగర్ – శ్రీశైలం టైగర్ రిజర్వ్ గతంలో కొన్ని సమస్యల కారణంగా 'రెడ్ కారిడార్'గా పరిగణించారు. ఇప్పుడు ఎన్టీసీయే ప్రకారం మంచి పనితీరు కనబరుస్తోంది. ఈ రిజర్వ్ 3296 చ.కి.మీ.లో విస్తరించి ఉంది. అంతరించిపోతున్న పెద్ద పులుల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జులై 29న గ్లోబల్ టైగర్ డేని జరుపుకుంటున్నారు. 13 టైగర్ శ్రేణి దేశాలు కలిసి 2010లో ఈ దినోత్సవాన్ని మొదలుపెట్టారు. ప్రతీ ఏటా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో దాదాపు 5,000 పులులు మాత్రమే ఉన్నాయి. అందులో 3,000కు పైగా భారత్ లోనే ఉన్నాయి. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి భారత్ పులుల సంఖ్యను లెక్కపెడుతుంది. 2006 నుంచి దేశంలో పులుల సంఖ్య మరింత పెరుగుతూ వచ్చింది. 2006లో 1,411గా ఉన్న పులుల సంఖ్య, 2010లో 1,706.. 2014లో 2,226, 2019లో 2,967, 2022లో ఏకంగా 3,167 పులులు దేశంలో ఉన్నాయని తేలింది. భారతదేశంలో పులుల సంఖ్య 3,000 మార్కుకు చేరిందని ప్రధాని మోదీ 2019లోనే ప్రకటించారు.

# కమలం గూటికి జయసుధ



హైదరాబాద్, జూలై 31, :ప్రముఖ సినీ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో జయసుధ సమావేశం అయ్యారు. పార్టీలో చేరికపై వీరి మధ్య చర్చలు జరిగినట్లుగా తెలుస్తోంది. గతంలో సికింద్రాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సారి బీజేపీ తరపున ముషీరాబాద్ నుంచి పోటీ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. 2009లో కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా జయసుధ విజయం సాధించారు. తర్వాత ఓడిపోయారు. ఇక సైలెంట్ అయిపోయారు. వ్యక్తిగత సమస్యలతో కొన్నాళ్లగా సినిమాలకూ దూరంగా ఉంటున్నారు. ఇటీవల మళ్లీ యాక్టివ్ అయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో వైసీపీలోనూ చేరారు. గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి , కిషన్ చర్చలు జరపడంతో బీజేపీలోకి వస్తున్నట్లుగా తెలుస్తోంది. జయసుధ చాలా రాజకీయ పార్టీలు మారారు. దివంగత రాజకీయ నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయసుధను తమ పార్టీలోకి చేర్చుకున్నారు. అలా 2009 లో కాంగ్రెస్ పార్టీలో చేరి తొలుత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెసు టికెట్‌పై ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. విషయం తెలిసిందే. ఆ తరవాత కొన్నాళ్ళకి టిడిపిలోకి చేరారు. గత ఎన్నికలకు ముందు వైఎస్‌ఆర్సీపీ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. అనారోగ్య సమస్యలతో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న చిన్నారులకు వైద్య సేవలు అందించడానికి ఒక ట్రస్ట్ ను కూడా ప్రారంభించి సేవలు అందిస్తున్నారు. జయసుధ సినిమా నటిగానే కాకుండా.. సికింద్రాబాద్ చుట్టుపక్కల అత్యధికంగా ఉండే ఓ మతం అభిమానాన్ని పొందారన్న అభిప్రాయం ఉంది. అందుకే సికింద్రాబాద్, ముషీరాబాద్ ప్రాంతాల్లో ఆమెకు మంచి ఆదరణ ఉందని భావిస్తున్నారు. గతంలో ముషీరాబాద్ నుంచి బీజేపీ తరపున సీనియర్ నేత కె. లక్ష్మణ్ పోటీ చేసేవారు. ఆయన ఇప్పుడు యూపీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. బీజేపీ బీసీ మోర్చాకు జాతీయ అధ్యక్షులుగా ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం సాధ్యం కాదు. ఆయన లేకపోతే.. ఆయనకు బదులుగా బలమైన అభ్యర్థి జయసుధ అయితేనే బాగుటుందని.. బీజేపీ వర్గాలు అంచనాకు వచ్చి ఆమెతో సంప్రదింపులు జరిపినట్లగా తెలుస్తోంది. జయసుధ వైసీపీలో చేరినప్పటికీ ఆమె సేవలను ఉపయోగించుకోలేదు. కనీసం పార్టీ నుంచి తనను ఎవరూ సంప్రదించలేదని.. ఆ పార్టీలో లేనట్లేనని గతంలో వ్యాఖ్యానించారు. సినీ పరిశ్రమ నుంచి వైసీపీలో చేరిన చాలా మందికి పదవులు వచ్చాయి. థర్టీ ఇయర్ పృథ్వీకి పదవి ఇచ్చారు కానీ మధ్యలో బయటకు పంపేయడంతో ఆయన సైడ్ అయ్యారు. తర్వాత పోసాని కృష్ణమురళి, అలీ, జోగి నాయుడుకు కూడా పదవులు వచ్చాయి. సీనియర్ నటుడు మోహన్ బాబు, జయసుధలను మాత్రం సీఎం జగన్ ఎందుకో పట్టించుకోలేదు. దీంతో వీరిద్దరూ వైసీపీకి దూరమయ్యారు.

## తహశీల్దార్ ను సన్మానించిన దళిత సంఘ నాయకులు



శంకరపట్నం జూలై 31 ప్రజాపాలన రిపోర్టర్: డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన శంకరపట్నం తహశీల్దార్ గూడూరు శ్రీనివాసరావును సోమవారం మండల రెవిన్యూ కార్యాలయంలో దళిత సంఘ నాయకులుతో కలసి శంకరపట్నం వైస్ ఎంపీపీ పులికోట రమేష్ ఎంఆర్ఓ కి అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు. ప్రజలతో మమేకమవుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల మధ్య పరిశీలిస్తూ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన అధికారిగా పేరొందిన శ్రీనివాసరావు మరిన్ని ఎన్నో మంచి ఉన్నతమైన అధికారాలు చేపట్టాలని కోరుకుంటున్నట్లు రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాచాపూర్, కల్వల సర్పంచులు దాసరపు భద్రయ్య, కొండ్ర రాజయ్య, దళిత సంఘం సీనియర్ నాయకులు కనకం శంకర్, బొజ్జ రవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవునూరి భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు పులికోట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రాస్ రోడ్స్‌లో షర్మిళ

హైదరాబాద్, జూలై 31, :వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల సోషల్ మీడియాలో పోస్టులకే పరిమితమయ్యారు. ఇటీవల ఆమె క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లడం లేదు. సొంత పార్టీ పెట్టుకుని మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసినా రావాల్సినంత హైప్ రాకపోవడంతో ఆమె కూడా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నదానిపై స్పష్టత లేకుండా ఉన్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ట్వీట్లు తప్ప మరేమి రాజకీయ కార్యకలాపాలు కనిపించడం లేదు. పాలేరులో పోటీ చేస్తానని చెబుతున్నా.. ఎన్నికలు దగ్గర పడుతున్నా అక్కడకు వెళ్తోంది కూడా తక్కువే. దీంతో షర్మిల పయనం ఎటు వైపనే చర్చ తెలంగాణ రాజకీయాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ లో విలీనం అంటూ కొంత కాలం హడావుడి జరిగింది. కాంగ్రెస్ సీనియర్లు మాత్రం ఆమె అసలు తెలంగాణ పార్టీకి అవసరం లేదని.. ఏపీకి అవసరం అయితే విలీనం చేసుకోవాలని తేల్చేశారు. దీంతో ఆమె విలీనం పెండింగ్ లో పడిపోయిందని చెబుతున్నారు. డీకే శివకుమార్ ద్వారా హైకమాండ్ పై ఒత్తిడి తెచ్చినప్పటికీ పలితం సానుకూలంగా రాలేదని చెబుతున్నారు. కాంగ్రెస్



లో విలీనం చేస్తే పాలేరు టిక్కెట్ కూడా ఇచ్చేది లేదని .. అసలు తెలంగాణ రాజకీయాల్లో అంగీకరించబోమని .. కాంగ్రెస్ సీనియర్లు తెగేసి చెబుతున్నట్లుగా తెలుస్తోంది. పార్టీలో ఒక్కరంటే ఒక్క ప్రముఖ నాయకుడు కూడా లేరు. నియోజకవర్గ స్థాయి నేత కూడా లేరు. ఆమె పాలేరులో పోటీ చేయాలనుకుంటున్నారు. అక్కడ ఆమె కూడా నియోజకవర్గ స్థాయి నేతో కాదో ఎవరికీ తెలియడం లేదని తెలంగాణ రాజకీయ నేతలు సెటైర్లు వేస్తున్నారు. షర్మిల పార్టీ పెట్టిన కొత్తలో చాలా మంది నేతలు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపించారు. కానీ.. ఏపీ నుంచి వచ్చిన సూచనల్లాంటి హెచ్చరికలతో చాలా మంది డ్రాప్ అయిపోయారు. పొంగులేటి శ్రీనివసారెడ్డి కూడా చేరుతామని సంకేతాలు పంపారు కానీ చివరికి వెనక్కి తగ్గారు. చేరిన ఒకరిద్దరు నేతలు చప్పుడు చేయడం లేదు. ఇప్పుడు కాదు డిసెంబర్‌లో ఎన్నికలు వచ్చినా షర్మిల పట్టుమని పది మంది గట్టి అభ్యర్థుల్ని నిలబెట్టలేని పరిస్థితి ఉందని ఎక్కువ మంది అభిప్రాయం. మరో వైపు ఆగిపోయిన పాదయాత్రను మళ్లీ ఎప్పుడు ప్రారంభించాలన్న దానిపై ఆమెకు క్లారిటీ లేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పాదయాత్ర చేయలేదు. అంతే కాదు.. టీవల వైఎస్ జయంతి రోజున పాలేరులో సభ పెడితే రెండు వందల మందిని కూడా సమీకరించలేకపోయారు. ప్రస్తుతానికి ఆమె పేరుతో మీద.. టీఆర్ఎస్ సర్కార్ ను విమర్శిస్తూ .. రోజుకో ట్వీట్ పెడుతున్నారు తప్ప..క్షేత్ర స్థాయిలో ఎలాంటి కార్యక్రమాలు లేవు. అన్ని పార్టీలు రాజకీయంగా యాక్టివ్ గా మారిపోయాయి. కానీ బరిలోకి దిగి ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితుల్లో షర్మిల ఉండిపోయిన సూచనలు కనిపిస్తున్నాయి. ఏపీలో రాజకీయాలు చేయాలనకు?ంటే మాత్రం అక్కడ రెడ్ కార్పెట్ వేస్తారని.. నిర్ణయం తీసుకోవాల్సింది ఆమెనని.. కాంగ్రెస్ వర్గాలు సంకేతాలు పంపుతున్నాయి.

## చాణుక్య ప్రదర్శనతో...

# పార్టీలకు గులాబీ ఉక్కపోత

హైదరాబాద్, జూలై 31, :'ప్రత్యర్థులను బలహీనపరచడం మన విజయానికి కీలక మెట్టు అవుతుంద'ని రాజనీతి శాస్త్రం చెబుతోంది. ఈ శాస్త్రాన్ని కాచివడబోసిన కేసీఆర్ 2014 నుంచి ఇలాంటి వ్యూహాన్ని పకడ్బందీగా అమలుచేస్తున్నారు. దాంతో తన దరిదాపుల్లో ఎవరూ లేకుండా చేసుకోగలిగారు. అలాగే తనకు సమఉజ్జీగా మరొకరు తయారవకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకున్నారు. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా మరికొందరు కాంగ్రెస్ ముఖ్యులకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల విసిరారు. ఇప్పటివరకు కేసీఆర్ గాలానికి చిక్కని రాజకీయ నాయకులంటూ లేరు. అంత అద్భుతమైన ఎత్తుగడలతో ఆ 'గాలం' ఉంటుంది. ఉత్తమ్ కుమార్ రెడ్డి శిష్యుడు, భువనగిరి డీసీసీ అధ్యక్షుడు, అర్ధబలం పుష్కలంగా ఉన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముందుగా కేసీఆర్ గాలానికి చిక్కారు. మరికొందరు కూడా అదే దారిలో ఉన్నారు. పొత్తుల ప్రతిష్టంభనకు కారణం ఏమిటి? తెలంగాణలో కేసీఆర్ వ్యూహాలకు ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతోంది. నిజానికి ఏ రాజకీయ పార్టీ అయినా బలపడాలన్నా, బలహీనపడాలన్నా ఆ పార్టీ విధానాలు, ప్రజల మద్దతు, ఇతరత్రా కారణాలను బట్టి ఉంటుంది. కానీ తెలంగాణలో అలా లేదు.ఏ పార్టీ సైజు ఎంత ఉండాలి? ఏ పార్టీ ఎంత ఎత్తు వరకు మాత్రమే ఉండాలి? ఆ పార్టీలు ఎప్పుడు ఎలాంటి వైఖరి తీసుకోవాలి? ప్రతిపక్షాల పోరాటాలు ఏ రూపాల్లో ఉండాలి? ఆ పోరాటాలను అవి ఎంత దూరం తీసుకువెళ్లి ముగింపు పలకాలి? వంటి అంశాలన్నింటినీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయిస్తారు. ఏ పార్టీ ఏ సమయంలో ఎలా పుంజుకోవాలో, ఏ సమయంలో అది చితికిపోవాలో ఆయనే నిర్ణయిస్తారు. ఇది అతిశయోక్తి కాదు. గడిచిన తొమ్మిదేళ్లుగా తెలంగాణ రాజకీయాలను, రాజకీయ పార్టీల బలాబలాలను దగ్గరగా చూస్తున్న వారికి తప్ప మిగతావాళ్లకు అర్థం కాదు అలాంటి చాణక్య ప్రదర్శనలో కేసీఆర్ దిట్ట 2014 తర్వాత టిడిపిని తుడిచిపెట్టే ఆపరేషన్ పూర్తయ్యింది. అప్పుడే కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే వ్యూహాలకు కేసీఆర్ పదును పెట్టారు. కొంత మందిని నాటి టిఆర్ఎస్ లోకి లాగేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ తరపున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలకు గాలం వేసిన టిఆర్ఎస్ విజయవంతమైంది. ఈటల రాజేందర్ బహిష్కరణ, బీజేపీ నుంచి హుజురాబాద్ లో మళ్ళీ గెలవడం, గ్రేటర్ హైదరాబాద్ లో బీజేపీ అనూహ్య పెర్ఫార్మెన్స్ కేసీఆర్ కు ముందే తెలుసు. ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరకుండా కేసీఆర్ రహస్యంగా 'ఆపరేషన్' చేసినట్టు అప్పట్లో ఊహాగానాలు వెలువడ్డాయి. అందులో నిజమెంతో తెలియదు కానీ.. కేసీఆర్ అలాంటి



చాణక్యాన్ని ప్రదర్శించడంలో దిట్ట. ఎవరు ఏ పార్టీలో చేరాలో, చేరితే ఏమి చేయాలో, మళ్ళీ వారు పార్టీ మారాలంటే ఏ పార్టీలో చేరాలి?వంటి వ్యవహారాలను కేసీఆర్ పర్యవేక్షిస్తారన్న ప్రచారం కూడా ఉంది. మునుగోడు ఉపఎన్నికకు ముందు వరకు తెలంగాణ 'రణస్థలి'లో బిఆర్ఎస్ కు బీజేపీ ప్రధాన ప్రత్యర్థి కాగలదని ఒక 'వాతావరణం'ఏర్పడింది. అందుకు కేసీఆరే కారణం. ఆ వాతావరణం ఏర్పాటుకు గాను కేసీఆర్ రచించిన వ్యూహాలు ఫలించినవి. అయితే ఆయన అంచనాలను దాటి బీజేపీ ముందుకు దూసుకుపోతున్నట్టు పసిగట్టిన వెంటనే దానిని కట్టడి చేయడంలో భాగంగానే 'నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు కేసు' వెలుగులోకి తీసుకు వచ్చి బీజేపీని నైతికంగా దెబ్బతీయగలిగారు. బీజేపీ సైజు పెరుగుతుండడం వల్ల దాన్నీ కత్తిరించేందుకు కేసీఆర్ ప్రయత్నించారు.అక్కడి నుంచి క్రమంగా బీజేపీ ప్రయాణం ఎత్తు, పల్లాలతో సాగుతున్నది.ఆ పార్టీ నాయకుల మధ్య ఆధిపత్య పోరు, గ్రూపు రాజకీయాలు ఊపందుకున్నవి. ఇది కేసీఆర్ పుణ్యమేనని బీజేపీ అనుమానం. బిజెపిలో అంతర్గత కలహాలు, అయోమయం వాతావరణానికి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారంటూ మాజీ ఎంపీ, బీజేపీ నాయకుడు జితేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరో పార్టీ నాయకుడు ప్రయత్నిస్తే బీజేపీలో కలకలం ఎట్లా చెలరేగుతుంది? బండి సంజయ్ మార్పు, కిషన్ రెడ్డి అధ్యక్ష పదవి చేబట్టడం వెనుక బీజేపీ నిర్ణయమేనా? ఆ నిర్ణయాన్ని ప్రభావితం చేసిన వారు ఎవరు? బీజేపీ 'లోపలి విషయాలు' తెలిసిన వారికి మాత్రమే అర్థమవుతాయి. దీన్ని బట్టి బిజెపి ఎంత డొల్లగా ఉన్నదో తేటతెల్లమవుతున్నది. ఇక కర్ణాటక ఫలితాల తర్వాత సీన్ మారింది.కాంగ్రెస్ లో ఉత్సాహం, ఉత్తేజం కనిపిస్తున్నవి. కర్ణాటక ఎన్నికలలో అనుసరించిన 'మోడల్'ను తెలంగాణలో అమలు చేయడానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తరచూ బెంగళూరు వెళ్లి అక్కడి ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్ దగ్గర 'షార్ట్ టర్మ్ కోచింగ్' తీసుకొని వస్తున్నారు. ఇదంతా గమనిస్తున్న కేసీఆర్ కాంగ్రెస్ పార్టీని 'చిన్నాభిన్నం'చేసే పనిలో ఉన్నారు. ఆయన ప్రసంగాలు కాంగ్రెస్ ను కేంద్రబిందువుగా చేసుకునే సాగుతున్నవి. విభజనకు ముందే అధ్యయనం తెలంగాణ పునర్నిర్మాణం లేదా తెలంగాణ పునరేకీకరణ అని పేర్లు పెట్టినా అంతిమంగా 'ప్రతిపక్ష ముక్త తెలంగాణ' కావాలన్నది కేసీఆర్ అభిలాష. 'ఒక రాష్ట్రం – ఒకే పార్టీ' అనే సిద్ధాంతమూ అమలు చేయాలని అనుకుంటూ ఉండవచ్చు. తెలంగాణ అవతరించకముందే ఇక్కడి ప్రజల ప్రాథమిక అవసరాలు ఏమిటో, రాజకీయ పార్టీలు.. అందులోని నాయకుల అవసరాలు, 'బలహీనతలు "పూర్తిగా అధ్యయనం చేసిన, అవపోసన పట్టిన రాజనీతి 'ప్రొఫెసర్' కేసీఆర్. అసలు రాజనీతి ప్రొఫెసర్ గా ఉద్యోగం చేసిన కోదండరామ్ తెలంగాణ జనసమితి పార్టీని స్థాపించినా ఆ పార్టీ పుంజుకోలేకపోయింది. తనకు విధేయులైన వాళ్లకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలో, తనకు గిట్టని వాళ్ళను ఎలా అణచివేయాలో బిఆర్ఎస్ నిర్మాతకు తెలిసినంతగా దేశంలో మరే రాజకీయ నాయకునికి తెలియకపోవచ్చు. సాధారణంగా కాంగ్రెస్ బలహీన పడిన చోట బీజేపీ లేదా ప్రాంతీయ పార్టీలు బలపడుతుంటాయి. కాంగ్రెస్ నిర్వీర్యమైన ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ బలపడలేకపోయింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్‌సీపీ పూర్తిగా బలం పుంజుకుంది. జాతీయపార్టీలు కాంగ్రెస్, బీజేపీలను జగన్ తుడిచిపెట్టేశారు. తెలుగుదేశం ప్రాంతీయపార్టీ కనుక బతికి బట్టకడుతోంది. ఏపీలో టీడీపీ, వైసీపీ మధ్యనే పోటీ కేంద్రీకృతమైంది. టిడిపితో మరో ప్రాంతీయపార్టీ జనసేన జట్టు కట్టబోతోంది. ఏపీ ముఖ్యమంత్రి జగన్ కూడా 'కేసీఆర్ స్కూల్ ఆఫ్ థాట్ కు చెందిన నాయకుడే'! కేసీఆర్, జగన్ ఇద్దరి సిలబస్ ఒక్కటే! కాకపోతే జగన్ విద్యార్థి దశలో ఉంటే కేసీఆర్ ప్రిన్సిపాల్ దశ దాటేశారు. తెలంగాణ, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలను ప్రాంతీయ పార్టీలు అడ్డుకుంటున్నాయి. ఒడిశా, ఏపీ ముఖ్యమంత్రులు నవీన్ పట్నాయక్, జగన్ బీజేపీకి స్నేహపూర్వకంగా లేదా తటస్థంగా మెలుగుతున్నారు. మమతా బెనర్జీ, కేసీఆర్, స్టాలిన్, నితీష్ కుమార్ తదితరులు బీజేపీకి ప్రత్యర్థులుగా అవతరించారు. కేసీఆర్ బిఆర్ఎస్ పేరిట జాతీయ పార్టీని ఏర్పాటు చేసినా ఆయన రాజకీయ లక్ష్యం తెలంగాణయే. తెలంగాణలో మూడోసారి గెలిచేందుకు మాత్రమే ఆయన జాతీయ నినాదం వాడుకుంటున్నారని చాలా తక్కువమందికి అర్థమైంది. ప్రాంతీయ నాయకుడిగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ 'తెలంగాణ ప్రాంతీయ ఐడెంటిటీ' ని ఎన్నటికీ వదులుకోరు. అందుకే తమ పార్టీ పేరు మార్పు జరిగిందే తప్ప 'డిఎన్ఏ మారలేద'ని మంత్రి కేటీఆర్ ఇటీవలి కాలంలో తరచూ చెబుతున్నారు. బిఆర్ఎస్ పేరు వల్ల రాజకీయంగా నష్టం కలగకూడదని కేసీఆర్, కేటీఆర్ ప్రణాళిక. జాతీయ స్థాయిలో తన ప్రత్యర్థి బీజేపీ కనుక ఆయన ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. విజయవంతమైన ప్రతి వ్యక్తికీ శత్రువుల గుంపు ఒకటి ఉండి తీరవలసిందేనని చరిత్ర చెబుతున్నది. శత్రువులు లేని వ్యక్తికి ఆత్మవిశ్వాసం, ధైర్యం.. రెండూ ఉండవు. కాలంతో పాటు కొట్టుకొనిపోయే సామాన్య మనుషుల మందలో అతనొకడుగా మిగిలిపోతాడు. ఒకప్పుడు కమ్యూనిష్టు పార్టీలను 'తోకపార్టీలు' అన్న కేసీఆరే వాళ్ళతో చేతులు కలపగలిగారంటే అది 'కామ్రేడ్ల' గొప్పతనం కాదు. కేసీఆర్ ఎత్తుగడ. మునుగోడు ఉపఎన్నికలో గెలవడమే ఆనాడు కేసీఆర్ టార్గెట్. కనుక ఉభయ కమ్యూనిస్టులతో మంతనాలు జరిపారు. 'ఇచ్చిపుచ్చుకున్నారు'. కేసీఆర్ తో కమ్యూనిస్టుల పొత్తు గురించిన 'భవిష్యత్తు చిత్రపటం' అందరికీ లీలగా కనిపించింది. కానీ మునుగోడు ఫలితం అనంతరం సిపిఐ,సిపిఎంలు డైలమాలో పడ్డాయి. వారిని కేసీఆర్ డోలాయమానంలో పడేశారు. కర్ణాటక ఫలితాలతో కామ్రేడ్లు కాంగ్రెస్ – బిఆర్ఎస్ మధ్య ఊగిసలాడుతున్నవి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం రెండు పార్టీలకూ లక్ష్యం. కామ్రేడ్లు ఎవరితో పొత్తు పెట్టుకోదలచినా ఈ 'సానుకూలత' ఉన్నది. కానీ కామ్రేడ్ల లెక్కలు వేరు. అసెంబ్లీలో,శాసనమండలిలో కాలు మోపాలని ఆశిస్తున్నారు. అదే ఎజండాతో పనిచేస్తున్న 'కామ్రేడ్లు'.. ఎవరిద్వారా తమ ఆకాంక్ష నెరవేరుతుందో అటువైపే కమ్యూనిస్టులు మొగ్గు చూపే అవకాశం ఉంది.

## శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయంలో అన్నదానం





మధిర జులై 31 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయంలో ప్రతి సోమవారం నాడు దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలిపారు ఈ రోజు అన్న ప్రసాదం వితరణ దాతలుదేవాలయం కమిటీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీలో రెండో కాశీగా పిలవబడుతున్న శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయం ప్రతి సోమవారం దాతలు సహకారంతో నిర్వహిస్తామని అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం ఆ ఈశ్వరుడు దీవెనలు అందరూ ఉండాలని వారు తెలిపారు ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, దాతలు, భక్తులు మైనీడి జగన్ మోహన్ రావు, పూజారులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ ఆలయ సిబ్బంది రాధ పాల్గొన్నారు

## బాబు గాడిజాబు ఈ చిత్రం త్వరలో విడుదల



మధిర జులై 30 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో బాబు గాడి జాబు సినిమా ఈ చిత్రం త్వరలో విడుదలవుతుందని విలేకరుల సమావేశంలో తన స్వగ్రామంలో తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర లోని లిఖాజీపురంలి గ్రామానికి చెందిన యువ రచయిత దర్శకుడు నటుడు లిఎ.ఆర్.సమీర్‌లి రచన దర్శకత్వంలో రూపొందించబడుతున్న ఇండిపెండెంట్ ఫిల్మ్ లిబాబు గాడి జాబులి షూటింగ్ ఇటీవలె పూర్తైంది. అయితే కథ డిమాండ్ చేయటం వల్ల మరికొన్ని సన్నివేశాలను కూడా జత చేస్తే సినిమా ఇంకా బాగుంటుందని భావించిన దర్శకుడు ఎ.ఆర్.సమీర్ వెంటనే మధిరలో షూటింగ్ జరిపి మరికొన్ని సన్నివేశాల చిత్రీకరణ కూడా పూర్తి చేసారు. ఈ షూటింగ్ లో యువనటుడు లిప్రవీణ్ చిన్నా, మధిర ప్రజాపాలన న్యూస్ రిపోర్టర్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్, ఆదిములపు పుల్లారావు, బంకా వినయ్, బత్తుల రవీంద్ర, మామునూరు యరమల అనంత రామిరెడ్డిలి పాల్గొన్నారు.ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## భద్రతకు మార్గదర్శకంగా నిలవడం షీ టీమ్స్ ఉద్దేశం




యాదాద్రి భువనగిరి జిల్లా 31 జులై ప్రజాపాలన:భద్రతకు మార్గదర్శకంగా నిలవడమే షీ టీం ప్రధాన ఉద్దేశం అని భువనగిరి డివిజన్ షీ టీం అధికారి రంగారావు అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు లో జరిగిన షీ టీం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్నేహ పూర్వకమైన పోలీస్ సింగ్ అందించాలనే లక్ష్యంతో, మహిళలకు పూర్తి సురక్షితమైన మరియు భద్రమైన వాతావరణాన్ని కల్పించాలి అనే అలోచనలు షీ టీం ప్రత్యేకతలు అని అన్నారు. చైల్డ్ అబ్యూజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, బాల్య వివాహాలు, గుడ్ టచ్– బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్ తదితర సమస్యల పైన షీ టీమ్స్ వెంటనే స్పందిస్తాయని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 341 షీ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. హాట్ స్పాట్లను స్కాన్ చేయడం, రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం, కేసుల ద్వారా తదుపరి చర్యలు తీసుకోవడం మా పని అని తెలిపారు. బాలికలకు ఏ విధమైన ఇబ్బంది కలిగినా వెంటనే షీ టీం లకు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, ఎన్.సి.సి అధికారి దూడల వెంకటేశ్, కోటగిరి శేఖర్, హరనాథ్ రెడ్డి, మంద సోమరాజు, యోగేశ్వర్ రావు, మురళి, కాజా అలీ, నవీన్, సాంబశివ, వేణు, విజయలక్ష్మి, మేరీ స్వరూపరాణి, కవిత, మీరా, దుర్గమ్మ సక్కు నాయక్ అధిక సంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

## గద్దపాకలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



శంకరపట్నం జూలై 31 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం గద్దపాకలో సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. నాయకులు, అధికారులు కులవివక్ష, అంటరానితనం నిర్మూలన అనే అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బషీరుద్దీన్, గిర్దవర్ లక్ష్మారెడ్డి, ఏఎస్ఐ మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, కల్వల సర్పంచ్ దాసరపు భద్రయ్య, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు గొట్టే అర్జున్, సీనియర్ నాయకులు గరిగే ప్రభాకర్, కనకం శంకర్, అభిద్నగో, ఆరేపల్లి ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వ్యవసాయ బీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలి



శంకరపట్నం జూలై 31 ప్రజాపాలన రిపోర్టర్:కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గండిపడ్డ కల్వల ప్రాజెక్టు, ఇసుక మేటలు పెట్టిన పంట పొలాలను సోమవారం బిజెపి సీనియర్ నాయకులు పొల్సాని సుగుణాకర్ రావు మానకొండూర్ నియోజకవర్గం, బిజెపి శంకరపట్నం మండల నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు మత్స్యకారులు బాగా నష్టపోయారని పేర్కొన్నారు. ఇటీవలనే వేసిన అన్ని రకాల పంటలు అధిక వర్షాల వల్ల నష్టం జరగగా ఒక్కొక్క రైతు కనీసం ఎకరాకు రూ.20,000 నష్టపోయారని తెలిపారు. వేలాది ఎకరాల్లో ఇసుకమేటలు ఏర్పడడం వల్ల రైతులు వాటిని తిరిగి సాగు చేసుకునుటకు 50 వేల రూపాయలు ఖర్చు అయితుందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా నుండి ఈ రాష్ట్ర ప్రభుత్వం వైదొలిగిన కారణంగా రైతులకు నష్టపరిహారం పొందే అవకాశం లేదు కనుక రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాలను సేకరించకపోవడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. కెసిఆర్ కొత్త బీమా పథకాన్ని ప్రవేశపెడతానని ఇంతవరకు ప్రవేశపెట్టని కారణంగా రైతులు తీవ్ర నష్టానికి గురి అయినారని తెలిపారు. వీణవంక శంకరపట్నం మండలాలకు ప్రధాన సాగునీరు అందించే కల్వల ప్రాజెక్టు వెంటనే పునర్నిర్మించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. మార్చిలో పడిన అకాల వర్షాల నష్టాలకు ఎకరాకు పదివేల రూపాయలు చెల్లిస్తానని చెల్లించకపోవడం మోసపూరిత చర్యగా అభివర్ణించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కేసీఆర్ రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం నాగరాజు, శంకరపట్నం బీజేపీ మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, అప్పాని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, బిజెపి సీనియర్ నాయకులు చల్ల ఐలయ్య, మండల నాయకులు రాజేందర్, మహేందర్ రెడ్డి, కనకం సాగర్, సారయ్య, సాయి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ పాస్ పుస్తకం ఇవ్వాలని...

# వృద్ధ దంపతుల ఆందోళన

## సంఘీభావం తెలిపిన మట్టా దయానంద్..



తల్లాడ, జులై 31 (ప్రజా పాలన న్యూస్): తమకు ఉన్న ఎకరం భూమికి సంబంధించి రెవెన్యూ పాస్ పుస్తకం ఇవ్వాలని తల్లాడకు చెందిన వృద్ధ దంపతులు మొక్కా సీతారాములు, అప్పమ్మ దంపతులు వారి కూతురు ఆదిలక్ష్మితో కలిసి సోమవారం తల్లాడ తహాశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. తల్లాడ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 70లో భూమి క్రయం పొంది ఇప్పటివరకు ఆ భూమినే సాగుచేస్తూ ఆధారపడి జీవిస్తున్నామని, తమకు ఇప్పటివరకు పాస్ పుస్తకం ఇవ్వకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, తహాసిల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ఫ్లెక్సీతో భీష్మించుకొని కూర్చొని ఆవేదన వెలబుచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధ దంపతులు ఆమె కూతురు ఏళ్ల తరబడి తిరుగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు లంచాలు అడుగుతూ వారిని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఇప్పటివరకు వారి పేర్లకు సంబంధించి పాస్ పుస్తకం లేకపోవడంతో ఆ వృద్ధ దంపతులు అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. తక్షణమే వారికి పాస్ పుస్తకం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహాసిల్దార్ వనజకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్నా రామకృష్ణ, వడ్డే రామారావు, కటికి కిరణ్, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మీర్జా షైబు, ఏరువా గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల వల్ల ఇబ్బంది పడుతున్న మహిళా కూలీలు



శంకరపట్నం జూలై 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం శివారు సైదాపూర్ వెళ్లేదారిలో గల శ్రీ మందాకిని వైన్స్ మధ్యం దుకాణం యజమానులు నిర్లక్ష్యం వల్ల మందుబాబులు మూత్ర విసర్జన చేసన్తూ అశ్లీలంగా వ్యవహరిస్తున్నారని, దీంతో సమీపంలోని వ్యవసాయ భూములలో వరి నాట్లు వేయడానికి మహిళా కూలీలు రావడంలేదని సమీప రైతు కోరెం తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు విన్నవించినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

## మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి: క్రైస్తవ సంఘాలు



మధిర జూలై 31 ప్రజా పలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మధిరలో క్రైస్తవ సంఘం వారి ఆధ్వర్యంలో ర్యాలీ తీసి ఆ దాడులను అరికట్టాలని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోశాంతి ర్యాలీ నిర్వహించి అనంతరం తహసిల్దార్ కృష్ణ కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు మాట్లాడుతూ మణిపూర్ సంఘటన క్రైస్తవులు పై దాడులను ఖండిస్తూ శాంతి ర్యాలీ నిర్వహించటం ఇప్పటికైనా దీని అరికట్టాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ రంగాల క్రైస్తవ సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధికరణ చేయాలి



చేవెళ్ల: (ప్రజాపాలన) :చేవెళ్ల మండల కేంద్రం లో సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాప్ ఆఫీస్ నందు "సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరణ చేయాలి" తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని చేవెళ్ళ డివిజన్ తరపున సిఆర్పిలు,కేజీబీవీ టీచర్లు ఐఆర్పిలు ,ఎంఐఎస్ కో–ఆర్డినెటర్స్, ఆపరేటర్లు ,యూ ఆర్ యస్ టీచర్స్,మెసెంజర్స్, పిటీఐ లు కలిసి చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా సమగ్ర శిక్ష లో పనిచేస్తునటువంటి కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం పే స్కేల్ వర్తింపచేయలని,మహిళ ఉద్యోగులకు ప్రస్తుతి సెలవులు ఇవ్వాలని,గౌరవ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోడివిజన్ ఇంచార్జ్ శంకర్,సీఆర్పీలు రాజశేఖర్,నర్సింలు, శ్రీనివాస్,ప్రభాకర్,కిష్టయ్య,అన్నపూర్ణ,దుర్గేష్,ఆపరేటర్ సతీష్,సీఆర్టి వసుధ సంఘలోని సభ్యులందరు పాల్గొన్నారు.

## మణిపూర్ సంఘటన చాలా హేయమైన చర్య

**ఆర్టికల్ 355 అమలు చేయాలని నినాదాలు**

**ఘటనకు పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్షించాలి**

**ప్రభుత్వం నిద్రమత్తు వీడాలి**






ఇబ్రహింపట్నం జూలై తేది 31 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీం పట్నంలో క్రిస్టియన్స్ ఫాస్టర్స్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం, నియోజకవర్గం మంచాల. యాచారం. అబ్దుల్లాపూర్మెట్ ఆధ్వర్యంలో మణిపూర్ హింసాత్మక ఘటనకు మద్దతుగా భారీ ర్యాలీ సోమవారం నిర్వహించడం జరిగింది. ఆర్టికల్ 355అమలు చేయాలని మణిపూర్ హింసా కాండలో, మహిళలపై జరుగుతున్న దారుణాలు హేయమైన చర్య అని క్రిస్టియన్స్ అసోసియేషన్ తరపున ఇబ్రహీంపట్నం చౌరస్తాలో ప్ల కార్డులు, బ్యానర్లతో ఆందోళన దిగారు. మణిపూర్ మంటల్లో కాలుతున్నా ప్రభుత్వం మౌనం వీడటం లేదని చెరుకూరి రాజు ,సత్యం. కరుణాకర్ సన్నుత్,అన్నారు. మణిపూర్ ప్రజలకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని పాస్టర్లతో కలిసి ఇబ్రహీంపట్నం ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళనకు దిగారు. మణిపూర్ మంటల్లో కాలిపోతున్నది' అంటూ ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో ఉభయ సభలు, మార్మోగినా ప్రభుత్వానికి శరణం లేదని ఆయన దుయ్యబట్టారు. మణిపూర్ సంఘటనకు మద్దతుగా వారికి న్యాయం జరిగే వరకూ పోరాటాలు ఆపేది లేదని క్రిస్టియన్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కమిటీ మెంబెర్స్ సుందర్ ,సత్యం, కర్ణాకర్, . రాజు, సన్నుతు,సైమన్పీటర్ , కృష్ణ పాల్, నాను నాయక్ ,రవికుమార్.భాస్కర్, జయకుమార్, రమేష్, మధుకర్ ,జయరాజ్ ,ఆశీర్వాదం, శ్రీనివాస్,సాధనంద్, మహేందర్, మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అధికారులు మా గోడు వినండి



మధిర రూరల్ జూలై 31 ప్రజాపాలన ప్రతినిధి.మున్సిపాలిటీ పరిధిలో గల విజయవాడ వెళ్ళు రహదారిలో బ్రిడ్జి పక్కన కాలువలు తీసి వాటిని పూడ్చకుండా ఉండటం ద్వారా రహదారి ప్రక్కన ఉన్నటువంటి వీధి వ్యాపారస్తులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు అక్కడ ఉన్నటువంటి దుకాణాలలో వస్తువులు కొనడానికి వచ్చినటువంటి సామాన్య ప్రజలు కూడా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు కాలువ తీసి ఆ విధంగా ఉంచడం ద్వారా కొంతమంది కిందపడి దెబ్బలు తగులుతూ ఉన్నాయి మరి వీటన్నిటికీ ఎవరి బాధ్యులు అని ప్రజలు అడుగుతున్నారు ఈ కాలువలను వెంటనే పూడ్చివేసి వీధి వ్యాపారస్తులకు సామాన్య ప్రజలకు కూడా ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వీధి వ్యాపారస్తులు సామాన్య ప్రజలు మా గోడు విని సంబంధిత అధికారులని కాబట్టి ఇప్పటికైనా దానికి సంబంధించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని తెలుపుతున్న వీధి వ్యాపారస్తులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు కాబట్టి అధికారులు వీధి వ్యాపారస్తుల యొక్క గోడును వినండి మా సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నారు. జిల్లా బిజెపి దళిత అధికార ప్రతినిధి కనపర్తి ప్రకాష్ రావు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోనా నరసింహారావు, జీవి వీరుఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుంది



ఇబ్రహింపట్నం జూలై తేది 31 ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో చిత్తాపూర్ గ్రామానికి చెందిన ఇటీవలే మృతి చెందిన జిలమోని పెద్ద యాదయ్య ముదిరాజ్ సహాయనిది 58 వేల రూపాయలు వారి భార్యా జలమోని సత్తమ్మకు చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బొడ్డు నాగరాజు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మంచాల మండల ప్రచార కార్యదర్శి ఏర్పుల మల్లేష్, జలమోని పెద్ద శ్రీను, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అభిషేక్ రెడ్డి




ఇబ్రహింపట్నం జూలై తేది 31 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీం పట్నం మండలం తూలేకలాన్ (పెత్తుల్ల) గ్రామం లో ( ఎమ్ ఆర్ ఆర్) మల్ రెడ్డి రంగారెడ్డి యువసేన ఆధ్వర్యంలో తూలేకలాన్ ప్రీమియర్ లీగ్ టిపిఎల్ 4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది బహుమతుల ప్రధానోత్సవా కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి పాల్గొని మొదటి బహుమతి సాధించిన ఢిల్లీ జట్టు కెప్టెన్ శ్రీకాంత్ కు 41000 రెండవ బహుమతి సాధించిన కేకేఆర్ జట్టు కెప్టెన్ దొడ్డి శ్రీకాంత్ కు 21000 రూపాయలు ట్రోఫీలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటమి సాధ్యమేనని ఓటమి చెందిన జట్టు గెలుపు కోసం ప్రయత్నించాలని యువత సన్మార్గంలో నడవాలని చెడు వ్యసనాలకు లోని కాకుండా ఉండాలని క్రీడల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని గ్రామాల నుంచే దేశానికి అవసరమయ్యే క్రీడాకారులు తయారవుతారని యువత చదువుకు మారియు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల దాసు సత్తు శశాంక్ రెడ్డి దుర్గాల నవనీత్ సాయి దాచేపల్లి రమేష్ సురివి సాయిలు సామ గోపాల్ రెడ్డి అర్చన బీరప్ప బండి వెంకటేష్ పంబలి పాండు వెంకటరమణ రెడ్డి సారు రామ్ రెడ్డి అర్చన శివ దాచేపల్లి సాయి కలకొండ శివ దయ్యాల ఉమేష్ అర్చన రమేష్ కోడూరి శంకర్ కోడూరి మల్లేష్ బండ కిరణ్ దొడ్డి బీమా బండ శ్రీకాంత్ కోడూరి శేఖర్ ధోని కొరిమి శివ పంబలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరేళ్ళ గ్రామాన్ని మున్సిపాలిటీలో చేర్చొద్దు

**ఊరెళ్ళ గ్రామాన్ని మున్సిపాలిటీ లో చేర్చొద్దు అని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందచేసిన గ్రామ ప్రజలు**




చేవెళ్ల: (ప్రజాపాలన) :రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలాన్ని మున్సిపాలిటీ గా ఏర్పాటు చేస్తున్న క్రమం లో అనుబంధ గ్రామం అయిన ఊరెళ్ళ ను కూడా మున్సిపాలిటీ లో కలుపుతున్నారు అని వార్తలు రావడం తో ఆ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ లు చేస్తూ నిరసన చేపట్టడం తో పాటు ఈ రోజు ఎమ్మెల్యే కాలే యాదయ్య ను కలిసి ఉరెళ్ళ గ్రామాన్ని మున్సిపాలిటీ లో చేర్చొద్దు అని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుంచం కుమార్ మాట్లాడుతు మా గ్రామ సర్పంచ్ మొహమ్మద్ జహంగీర్,వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్ వాళ్ళ సొంత ప్రయోజనాల కోసం మున్సిపాలిటీ లో కలపడానికి అంగీకరించారు అని గ్రామ ప్రజలం అయిన మమ్మల్ని కనీసం ఒక్క మాట కూడా అడగకుండా ఎలా అంగీకరిస్తారు అని ఎమ్మెల్యే తో అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ విట్టలయ్య,ఎ పెంటయ్య,కావలి శ్రీనివాస్,టీ రాజు, సీ వెంకటేష్.శ్రీనివాస్,అసిఫ్, ఎ రాజు,నవీన్,యూసుఫ్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెప్టెన్ రాపోలు వీర రాజారెడ్డికి ఘన నివాళులు



మేడిపల్లి, జూలై 31 (ప్రజాపాలన ప్రతి నిధి): కెప్టెన్ రాపోలు వీర రాజారెడ్డి వర్ధంతి సందర్భంగా హబ్సి గూడ డివిజన్ కార్పొ రేటర్ కక్కిరేణి చేతన హరీష్ హబ్సి గూడ స్ట్రీట్ నెంబర్ 8 లో నెలకొల్పిన రాపోలు వీర రాజారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారత దేశం కోసం ఆయన చేసిన త్యాగాన్ని కార్పొరేటర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో కెప్టెన్ రాపోలు వీర రాజారెడ్డి తండ్రిగారు కొండల్ రెడ్డి, నరసింహారెడ్డి మరియు బిజెపి సీనియర్ నాయకులుబోమ్మగోని కైలాష్ పతిగౌడ్,సంజయ్ పటేల్ ,సుమన్ రావు,రంగరవి తదితరులు పాల్గొన్నారు.


# సినిమా స్పాట్

## గుంటూరు కారం'లో సర్ ప్రైజింగ్ ట్విస్ట్ ?




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలోని ఇంటర్వెల్ సీక్వెన్స్ పై ఓ క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ ఇంటర్వెల్ సీక్వెన్స్ లో మహేష్ బాబు క్యారెక్టర్ గురించి ఓ సర్ ప్రైజింగ్ ట్విస్ట్ రివీల్ అవుతుందని తెలుస్తోంది. ఈ ట్విస్ట్ సినిమా మొత్తానికే హైలైట్ గా నిలుస్తోందట. ఈ సీక్వెన్స్ లో మహేష్ కూడా పూర్తిగా రఫ్ అండ్ రగ్గుడ్ లుక్ లో కనిపిస్తాడని తెలుస్తోంది. గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ కథ నడుస్తోందని తెలుస్తోంది. పైగా ఈ కథలో ఫ్యామిలీ సెంటిమెంట్ కూడా హైలైట్ గా ఉంటుందట. ముఖ్యంగా మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. ఇక ఈ సినిమా తర్వాతి షెడ్యూల్ ని జులై మొదటి వారానికి వాయిదా పడ్డట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ లో మహేష్ పై కొన్ని యాక్షన్ సీన్స్ ను షూట్ చేస్తారని టాక్. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక %ఒ% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాని నిర్మిస్తోంది. ఈ సినిమా మహేష్ కెరీర్లో 28వ సినిమాగా తెరకెక్కుతుంది. జనవరి 13, 2024న రిలీజ్ కానున్న ఈ సినిమాలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు.

## పవర్ ఫుల్ గా విశ్వక్ సేన్ "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" ఫస్ట్ గ్లింప్స్




టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ దాస్ కా ధమ్కి చిత్రం తో ప్రేక్షకులని ఆకట్టుకున్నాడు. ఇప్పుడు కృష్ణ చైతన్య దర్శకత్వం లో తన రాబోయే యాక్షన్ మూవీకి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రం తో ప్రేక్షకులని అలరించడానికి రెడీ అవుతున్నాడు. ఈ చిత్రం టైటిల్ ను రివీల్ చేస్తూ, మేకర్స్ ఫస్ట్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. నేహా శెట్టి కథానాయికగా నటిస్తుండగా, అంజలి కీలక పాత్ర పోషించింది. టైటిల్ అనౌన్స్మెంట్ టీజర్ పవర్ ఫుల్ గా ఉంది. విశ్వక్సేన్ ను మునుపెన్నడూ చూడని పాత్రలో చూపించారు మేకర్స్. ఈ చిత్రంలో నాజర్, సాయి కుమార్, గోపరాజు రమణ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో టీజర్ వేరే లెవెల్ లో ఉంది. ఈ పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ ను సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఈ డిసెంబర్లో థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# రామ్ పై డబుల్ భారం!



పూరి జగన్నాథ్, చార్మి కాంబినేషన్లో ఇప్పటివరకు కేవలం ఒకే ఒక్కసారి ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సక్సెస్ చూశారు. చార్మి నిర్మాణ భాగస్వామ్యంలో పూరి జగన్నాథ్ జ్యోతిలక్ష్మి రోగ్ పైసా వసూల్ మెహబూబా వంటి సినిమాలు చేసుకుంటూ వచ్చారు. ఆ సినిమాలో వరుసగా ఫ్లాప్ అయ్యాయి. ఇక రామ్ పోతినేని ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఊహించిన విధంగా సక్సెస్ అందుకున్నారు. ఆ తర్వాత పూరి కొడుకుతో రొమాంటిక్ అనే సినిమా చేయగా అది దారుణంగా డిజాస్టర్ అయ్యింది. ఇక లైగర్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ సినిమాతో అయితే పూరి కెరీర్ పై కూడా చాలా ప్రభావం పడింది. అంతే కాకుండా ఆర్థికంగా కూడా చాలా రోజులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. నష్టపోయిన డిస్ట్రిబ్యూటర్స్ అందరూ కూడా పూరిపై విమర్శలు చేయడం స్టార్ట్ చేశారు. అయితే ఈ స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొన్న పూరి ఛార్మి ఇద్దరు కూడా తదుపరి సినిమా పైనే చాలా ఆశలు పెట్టుకున్నారు. రామ్ పోతినేనితో మళ్ళీ ఇస్మార్ట్ కాంబినేషన్ను రిపీట్ చేస్తూ డబుల్ ఇస్మార్ట్ అనే సినిమా చేస్తున్నారు. రామ్ పోతినేని మాస్ హీరో గా అయితే మంచి క్రేజ్ అందుకుంటూ వస్తున్నాడు. ఈ సినిమా సక్సెస్ అయితే అతని కెరీర్ మీద పెద్దగా ప్రభావం పడకపోవచ్చు కానీ పూరి, చార్మిల మీద మాత్రం తీవ్రస్థాయిలో ప్రభావం పడే అవకాశం ఉంది. లైగర్ సినిమాతో పాన్ ఇండియా మార్కెట్లో దూసుకుపోవాలి అనుకున్న పూరీ ఛార్మికి కోలుకోవాలని దెబ్బ పడింది. ఇక మొత్తానికి రామ్ మాత్రమే వారిని మరోసారి నమ్ముతున్నాడు. ఇక ఈ సినిమాకు సంబంధించిన మొదటి షెడ్యూల్ ను ఇటీవల ముంబైలో ఫినిష్ చేశారు. ఇక నెక్స్ట్ షెడ్యూల్ను విదేశాల్లో మొదలుపెట్టాలని అనుకుంటున్నారు. ఈ సినిమాలో యాక్షన్స్ సీన్స్ ఊహించని స్థాయిలో ఉంటాయట. పాన్ ఇండియా స్థాయిలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక ఈ డబుల్ ఇస్మార్ట్ సినిమాను ప్రపంచవ్యాప్తంగా 2024 మార్చి 8వ తేదీన విడుదల చేయాలని ముందే క్లారిటీ అయితే ఇచ్చారు. ఇక మరోవైపు రా రామ్ పోతినేని బోయపాటి దర్శకత్వంలో చేస్తున్న స్కంద సినిమా విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే.

## బేబీ క్లైమాక్స్.. మెగాస్టార్ ఊహించని రియాక్షన్




బేబీ.. చిన్న సినిమాగా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఆనంద్ దేవరకొండ కి చాలా కాలం తర్వాత వచ్చిన హిట్ ఇది. అసలు ఆయన కెరీర్ లో బెస్ట్ సినిమా అని చెప్పొచ్చు. ఈ మూవీలో వైష్ణవి చైతన్య హీరోయిన్గా నటించింది. విరాజ్ మరో కీలక పాత్రలో నటించారు. విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న 'కలర్ ఫోటో' సినిమాకు కథ అందించడమే కాకుండా నిర్మాతగా కూడా వ్యవహరించిన సాయి రాజేష్ నీలం ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఎస్కెఎన్ నిర్మించిన ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందు కొచ్చింది. కాగా, ఈ మూవిని చూసి టాలీవుడ్ సెలబ్రెటీలు అందరూ ఇంప్రెస్ అవతున్నారు. ఇప్పటికే అల్లు అర్జున్ స్పెషల్ మీటింగ్ పెట్టి ప్రశంసలు కురిపించారు, రామ్ లాంటి యంగ్ హీరో స్పెషల్ గా విషెస్ చెప్పారు. ఇప్పుడు మెగాస్టార్ వంతు వచ్చింది. ఆయన కూడా ఈ మూవీ టీమ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. మూవీలో నటించిన వారి దగ్గర నుంచి డైరెక్టర్ , ప్రొడ్యూసర్ ని ఒక్కొక్కరి గురించి మాట్లాడుతూ మరీ పొగిడారు. ఇక, ముఖ్యంగా బేబీ లీడ్ రోల్ చేసిన వైష్ణవి చైతన్యను సహజ నటి అంటూ పొల్చారు. వైష్ణవి పాత్రలో చూపించిన వేరియేషన్స్ , ఆమె మేకోవర్ ఇలా స్పెషల్ పొగడటం విశేషం. ఆమె మంచి భవిష్యత్తు ఉందని కొనియాడారు. ఇండస్ట్రీలో కొత్త టాలెంట్ ని ప్రొత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్న చిరు, మూవీలోని ఒక్కో సీన్ ని తీర్చిన విధానాన్ని వివరించడం విశేషం. ఇక, ఆనంద్ దేవర కొండ నటనను కూడా ఆయన మెచ్చుకున్నారు. తన ప్రియురాలి గురించి నిజం తెలిసిన సందర్భంలో ఆనంద్ కనబరిచిన భావోద్వేగాలు చూసి అతనిలో ఇంత గొప్ప నటుడు ఉన్నాడా? అని ఆశ్చర్యపోయానన్నారు. ఇఖ విరాజ్ అశ్విన్ చక్కగా నటించారన్నారు. లవ్ స్టోరిస్ చాలా చూస్తుంటామని, కానీ ఈ సినిమాలో అందరూ మంచి వాళ్లే అని, విలన్ లేకుండా ఇంత బాగా చూపించగలిగారు అంటే సర్ ప్రైజ్ అయ్యాను అని చెప్పారు. ఈ సినిమాని పిల్లల కన్నా ముందు తల్లిదండ్రులు చూడాలని ఆయన అన్నారు. టెక్నాలజీ మాయలోపడి పిల్లలు ఏవిధంగా చెడిపోతున్నారో? ఏ వయసులో వారిని ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో ఈ మూవీ చూసి వారు తెలుసుకోవాలి అని అన్నారు. ఇక, ఈ మూవీ క్లైమాక్స్ విషయంలో చిరు షాకింగ్ కామెంట్స్ చేశారు. మొదట ఈ మూవీ క్లైమాక్స్ మరోలా ఉంటే బాగుండేది అనిపించిందని, కానీ, తర్వాత డైరెక్టర్ సాయి రాజేష్ కథను చివరకు కన్విన్స్ చేసిన విధానం తనకు బాగా నచ్చిందని చెప్పారు.

# బుర్రిపాలెంలో కృష్ణ కాంస్య విగ్రహం!



తెలుగు చలన చిత్ర పరిశ్రమకి సూపర్ స్టార్ కృష్ణ అందించిన సేవల గురించి చెప్పాల్సిన పనిలేదు. పరిశ్రమ లో ఆయన ఓ చెరగని సంతకం. అత్యధిక చిత్రాల్లో నటించిన ఏకైక ఓ లెజెండ్. బుర్రిపాలెం బుల్లోడిగా ఆయనో సంచలనం. ఆయన కు స్వగ్రామం అంటే ఎంతో ఇష్టం. సినిమాల్లోకి వెళ్లినా ఏ నాడు స్వగ్రామాన్ని మరువలేదు. హైదరాబాద్ లో స్థిరపడిన తర్వాత కూడా సొంత ఊరుకి వెళ్లేవారు. ఇప్పటికీ గ్రామం లో మూడంతస్తుల భవనం ఉంది. ఆయన కుటుంబ సభ్యులు ఎవరెళ్లినా ఆ ఇంట్లోనే బస. కృష్ణ తల్లి పేరు నాగరత్నమ్మ. ఆమె పేరుమీదే పాఠశాల ఉంది. గీతా మందిరం.. బస్టాప్.. ఆలయం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు.. అభిమానులు కృష్ణ జ్ఞాపకార్థం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నారు. ఆగస్టు 5 ఈ కార్యక్రమం చేస్తున్నట్లు ఆదిశేష గిరిరావు తెలిపారు. కృష్ణ.. మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాస్వామి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. విజయవాడ నుంచి బుర్రిపాలెం వరకూ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి పలువురు సినీ, రాజకీయప్రముఖులు కూడా తరలి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. విగ్రహాన్ని తెనాలికి చెందిన సూర్య శిల్ప శాల లో ప్రత్యేకంగా తయారు చేయించారు. వాస్తవానికి ఈ ఆవిష్కరణ కార్యక్రమం గత మూడు నెలల నుండి వాయిదా పడుతూ వస్తుంది. కృష్ణ పుట్టిన రోజైన మే 31న విగ్రహావిష్కరణ చేయాలనుకున్నారు. కానీ అప్పుడు సాధ్యపడలేదు. తాజాగా అధికారికంగా తేదీ ప్రకటించడంతో అభిమానులు..గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ వేడుక కు మహేష్ విచ్చేస్తారా? లేదా? అన్నది తెలియాలి. స్వగ్రామంలో తండ్రి కాంస్య విగ్రహం ఆవిష్కరణకు ఆయన వస్తే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం మహేష్ గుంటూరు కారం లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఆయన షూట్లో బిజీ గా ఉన్నారా? విదేశాలకు వెకేషన్ కి వెళ్లారా? అన్నది స్పష్టత లేదు.

## రాజమౌళి నుంచి మరో మల్టీస్టారర్ ?



రాజమౌళి – మహేష్ బాబు సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ మహేష్ ఫ్యాన్స్ తో పాటు తెలుగు ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఈ సినిమా గురించి రోజుకొక పుకారు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఈ సినిమా రెండు పార్ట్ లుగా రాబోతుందని.. మొదటి పార్ట్ లో మహేష్ హీరోగా, రెండో పార్ట్ లో మరో స్టార్ హీరో హీరోగా నటిస్తాడని రూమర్లు వచ్చాయి. మెయిన్ గా రెండో పార్ట్ లో ఓ బాలీవుడ్ హీరో కనిపిస్తాడని.. మొత్తానికి జక్కన్న ఈ సినిమాని కూడా మల్టీస్టారర్ గా ప్లాన్ చేస్తున్నాడట.కాగా సూపర్ స్టార్ పుట్టినరోజు అయిన ఆగస్ట్ 9న ఈ చిత్రాన్ని ప్రారంభించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం మహేష్.. త్రివిక్రమ్ సినిమాతో బిజీగా ఉన్నారు. నవంబర్ లోపు త్రివిక్రమ్ 'గుంటూరు కారం' సినిమాని ఫినిష్ చేసేలా ప్లాన్ చేస్తోడట. అనంతరం మహేష్ రాజమౌళి సినిమా పై వెళ్లనున్నాడు. ఇక రాజమౌళి, మహేష్ సినిమా కోసం ప్రస్తుతం స్క్రిప్ట్ పై కసరత్తులు చేస్తున్నాడు.రచయిత విజయేంద్రప్రసాద్, మహేష్ కోసం ఒక పవర్ ఫుల్ స్క్రిప్ట్ రాశారని.. ముఖ్యంగా ఆఫ్రికా బ్యాక్ డ్రాప్ లో అడ్వెంచర్ థ్రిల్లర్ గా ఈ కథా నేపథ్యం సాగుతుందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతి రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

ప్రతి ఒక్కరినీ భాగస్వాములు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989